కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 9 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 311 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## బీజేపీని గెలిపించిన
# రాహుల్‌కి కంగ్రాట్స్
### కేటీఆర్ సెటైర్లు



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇంట్రెస్టింగ్ ట్వీట్ చేశారు. కంగ్రాట్స్ రాహుల్ గాంధీ అంటూ సెటైర్లు ..మిగతా 2లో



2

## రేపు బ్యాంకర్లతో
# బాబు సమావేశం
### విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ

## ఢిల్లీలో గెలిచామంటే
# దేశమంతా దీవించినట్లే!



- ఆమ్ ఆద్మీ పార్టీ అబద్ధాలను ఆడే పరిశ్రమ లాంటిది
- ఆప్ కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి
- జీరోతో పోటీపడ్డ కాంగ్రెస్ పార్టీ
- ఢిల్లీ ప్రజల భవిష్యత్తుకు మోదీ గ్యారంటీ
- బీజేపీ కార్యాయలయంలో విజయోత్సవ సభలో మోదీ

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఆప్ కేజీవ్రాల్ నుంచి ఢిల్లీ ప్రజలకు విముక్తి లభించిందని ప్రధాని మోదీ అన్నారు. ఇది ఢిల్లీ ప్రజలకు పండగ రోజని అన్నారు. ఇంతటి విజయం అందించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ప్రజలను ప్రేమను అభివృద్దిలో చూపిస్తామన్నారు. ఢిల్లీలో బీజేపీ విజయం సామాన్యమైనది కాదు.. ఢిల్లీ వికాస్ , విజన్ కోసం ముందుకెళ్తామన్నారు. ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారు. ఢిల్లీ ప్రజల సేవకోసమే బీజేపీ ఉన్నదని అన్నారు. ఢిల్లీ ప్రజల భవిష్యత్తు మోదీ గ్యారంటీ అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయ ఢంకా మోగించిన విషయం తెలిసిందే. మొత్తం70 కి పైగా అసెంబ్లీ స్థానాలకు బీజేపీ48 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. మ్యాజిక్ ఫిగర్ ను దాటి 27 ఏళ్ల తర్వాత అధికారం చేపట్టబోతుంది. బీజేపీ కార్యాలయంలో జరిగిన విజయోత్సాహ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఈ సందర్భంగా బీజేపీ నేతలు అమిత్ షా, నడ్డాలు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే ఢిల్లీ నేతలు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ ఆప్ అరాచకాలు, ఆడంబరాలకు ..మిగతా 2లో

## బీజేపీకి కేజ్రీవాల్
# అభినందనలు



**న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే పట్టం కట్టారు. 47 సీట్లలో బీజేపీ ముందంజలో ఉంది. దీంతో బీజేపీకి గెలుపు ఖరారు కానుందనే సంకేతం కనిపిస్తోంది. మరోవైపు ఆప్ 23 సీట్లలో ఆధిక్యంలో ఉంది. ఈ నేపథ్యంలో ఆప్ చీఫ్ అరవింద్ కేజీవ్రాల్ ప్రజా తీర్పును అంగీకరిస్తున్నామని అన్నారు. అధికారంలోకి రానున్న బీజేపీకి ఆయన అభినందనలు ..మిగతా 2లో



## వేగవంతమైన పంచాయితీ
# ఎన్నికల ప్రక్రియ

### జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌ల ఎంపిక
### ఫిబ్రవరి 10 లోపు రిటర్నింగ్ అధికారుల ఎంపిక జరగాలి
### ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల అధికారులకు శిక్షణ

**హైదరాబాద్ ఫిబ్రవరి 8(నిఘా న్యూస్:)** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచా యతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

2

# చేజేతులా...
# చేతికి చిల్లు




**రెండున్నర దశాబ్దాల తరవాత ఢిల్లీలో బీజేపీకి అధికారం**

## ఢిల్లీ ఎన్నికల్లో ఖాతా తెరవని కాంగ్రెస్

- 70 సీట్లకుగాను బీజేపీ 48 సీట్లలో ఆధిక్యత
- 22 స్థానాలకే పరిమితమైన ఆమ్ ఆద్మీ పార్టీ
- ఢిల్లీ ఎన్నికల్లో జైలు కెళ్లిన నేతల ఓటమి
- ఆప్‌ను ఊడ్చి పారేసిన రాజధాని ప్రజలు
- పర్వేశ్ సింగ్ వర్మ చేతిలో కేజ్రీవాల్ పరాజయం
- చివరి రౌండులో బయటపడ్డ సీఎం అతిషి






**న్యూఢిల్లీ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఘోర పరాజయం పాల్కెంది. రెండున్నర దశాబ్దాల సుదీర్ఘ విరామం తరవాత బీజేపీ అక్కడ అధికారం చేపట్టబోతోంది. అవినతిని ఏడ్చేస్తానంటూ గద్దెనెక్కిన ఆప్‌ను ప్రజలు ఊడ్చి అవతల పడేశారు. ఈ నెల 5న జరిగిన ఎన్నికలకు సంబంధించి శనివారం ఓట్ల లెక్కింపు జరిగింది. 70 సీట్లకు గాను బీజేపీ మ్యాజిక్ ఫిగర్‌ను దాటి 47 సీట్లలో ఆధిక్యం ప్రదర్శించింది. ఎగ్జిట్ పోల్స్ అంచనాలే కౌంటింగ్‌లో కనిపించాయి. కాంగ్రెస్ ..మిగతా 2లో

## కాంగ్రెస్‌కు గెలవాలన్న
# లక్ష్యం లేదు



2

### ఎంతసేపూ బీజేపీని ఓడించాలనేదే వారి ధ్యేయం
### అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు
### ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి



## బీసీల కులగణన
# ఒట్టి బోగస్

### ముస్లింలను బీసీలలో కలిపితే కుదరదు
### ఢిల్లీలో అవినీతి ఆప్‌ను చీపురుతో ఊడ్చేశారు
### అవినీతికి రాజకీయాల్లో తావు లేదని తేల్చారు
### కేంద్రమంత్రి బండి వ్యాఖ్యలు

**కరీంనగర్ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఢిల్లీ ప్రజలు చీపురుతో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని, ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీ కులగనన బోగస్ గా మారిందని మళ్లీ రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. ముస్లింలను బీసీలలో కలపడం ఎంత మాత్రం కుదరదని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని చెప్పారు. ఇక తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలు గెలవబోతున్నామని అన్నారు. తెలంగాణలో రాబోయేది బీజేపీ అధికారమేనని అన్నారు. శనివారం కరీంనగర్ లో బీజేపీ పట్టభద్రుల సంకల్పయాత్ర ..మిగతా 2లో

## ఆర్ఎస్ ప్రవీణ్, కేటీఆర్...
# ఇద్దరిదీ ఒకే మైండ్ సెట్

### ఆర్ఎస్ ప్రవీణ్ కష్టకాలంలో మనతో కలిశారు
### కాగజ్‌నగర్‌ను మహారాష్ట్రలో కలుపాలంట
### బీజేపీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు దారుణం
### క్షేత్రస్థాయిలో స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి
### కాగజ్‌నగర్ కార్యకర్తల భేటీలో కేటీఆర్



**హైదరాబాద్ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** సిర్పూర్ కాగజ్ నగర్‌ను మహారాష్ట్రలో కలపమని అక్కడి బీజేపీ ఎమ్మెల్యే సోయి లేకుండా మాట్లాడుతున్నాడని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాగజ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మనసులో ఉన్న మాట తనకు అర్థమైందని, ఇదే విషయాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పై ఉన్న వ్యతిరేకతను ఉపయోగించుకొని వచ్చే స్థానిక సంస్థలు ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్క కార్యకర్త శక్తివంచన ..మిగతా 2లో

## బీసీ సంఘాల సూచనలపై
# సీఎంతో చర్చిస్తాం



### రాజకీయ లబ్ధికోసమే భాజపా, భారాసలు కులగణన చేయలేదు
### బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

2



## పెండింగ్‌లో ఉన్న
# రూ.408.40 కోట్లు చెల్లించండి
### ఆర్థికమంత్రి నిర్మలకు భట్టి వినతి

**న్యూ ఢిల్లీ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను భట్టి విక్రమార్క మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ఆర్థిక మంత్రిని ఢిల్లీ సప్దర్ జంగ్ రోడ్డులోని అధికారిక నివాసంలో డిప్యూటీ సీఎం కలిశారు. గతంలోనూ ఈ అంశాలకు సంబంధించి కేంద్రానికి రాసిన లేఖలను సైతం నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని పలు అంశాలపైనా చర్చ జరిగింది. వివిధ కార్పొరేషన్లు ఋణ పునర్వ్యవస్థీకరణపై ఆర్థిక సంస్థలకు ..మిగతా 2లో

## రైతు భరోసా రాకుంటే
# అధికారులను కలవండి

### కొత్తవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి
### సాగు యోగ్యమైన భూములకే రైతు భరోసా
### అయినా పెరిగిన రైతుల సంఖ్య

2



# వేగవంతమైన... పంచాయితీ ఎన్నికల ప్రక్రియ

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించే క్రమంలో ఎన్నికల సంఘం స్పీడ్‌ను పెంచింది. ఎన్నికల నిర్వహణ కోసం జిల్లాకు పది మంది చొప్పున మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లను ఎంపిక చేసింది. ఎంపీటీసీ, జెడ్పీటీసీ పంచాయతీ ఎన్నికల్లో పాల్గొనే అధికారులకు రాష్ట్ర ఎన్నికల సంఘం శిక్షణ ఇవ్వనుంది. ఇప్పటికే మాస్టర్ ఆఫ్ ట్రైనర్స్, స్టేట్ రిసోర్స్ పర్సన్‌లకు ఎంసీహెచ్‌ఆర్డీలో ఎన్నికల సంఘం ట్రైనింగ్ ఇచ్చింది. జిల్లా కలెక్టర్లకు తెలంగాణ ఎలక్షన్ కమిషన్, కీలక ఆదేశాలు జారీ చేసింది. మండల, జిల్లా పరిషత్, పంచాయతీ రిటర్నింగ్ అధికారులను ఫిబ్రవరి 10వ తేదీ లోపు ఎంపిక పూర్తి చేయాలని ఆదేశించింది. పంచాయితీలు, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఎన్నికల కోసం ఎంపిక చేసిన రిటర్నింగ్ అధికారులకు ఫిబ్రవరి 12లోపు శిక్షణ పూర్తి కావాలని తెలిపింది.

# బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్

మొదటి పేజీ తరువాయి...

వేశారు. 'బీజేపీని గెలిపించిన రాహుల్ గాంధీకి కంగ్రాట్స్' అంటూ కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీపై సెటైర్లు వేస్తున్నారు.

**భూములను చెరబడుతున్నారు..**

ఇటు తెలంగాణ ప్రభుత్వంపైనా కేటీఆర్ ఫైర్ అయ్యారు. 'తొలి గండం దాటితే తొంభై ఏండ్ల ఆయుష్షు అని పెద్దల మాట. అల్లుని కంపెనీల కోసం, అదానీ పరిశ్రమల కోసం, అన్నదమ్ముల ఆస్తుల పెంపు కోసం, ఢిల్లీకి మూటల చేరవేత కోసం.. పేదల భూములు లాక్కునేందుకు కాంగ్రెస్ సర్కార్ కుట్రలను ఎదుర్కొని, లాఠీల దెబ్బలు తిని, చేతులకు బేడీలు వేసుకొని, నెలలపాటు చెరసాలల పాలైనా.. భూములను చెరబట్టడంలో మాత్రం రేవంత్ ప్రభుత్వం పట్టువదలడం లేదు' అని కేటీఆర్ విమర్శించారు.

**దినదిన గండంగా తెలంగాణం..**

'పట్నంలో పేదల గూళ్లు, ఉపాధి కేంద్రాలు, పాలడబ్బాలు, చెప్పుల దుకాణాలు.. పల్లెల్లో పేదల భూములు, గరీబోళ్ల ఇండ్లు, పంట పొలాలు, పచ్చని పైర్లలో రేవంత్ అధికారులు స్వైర విహారం చేస్తున్నారు. కాదేది అణచివేతకు అనర్హం అన్నట్టు.. తెలంగాణలో కాంగ్రెస్ పాలన సాగుతోంది. పదేళ్లు ప్రశాంతంగా ఉన్న తెలంగాణలో.. ఏడాది కాలంగా ఏం జరుగుతున్నదో తెలియని పరిస్థితి. దినదిన గండంగా తెలంగాణం.. ఎట్లుండె తెలంగాణ.. ఎట్లాయె తెలంగాణ' అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# బీసీల కులగణన ఒట్టి బోగస్

మొదటి పేజీ తరువాయి...

జరిగింది. కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ ఈ యాత్రలో పాల్గొన్నారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడారు. అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు తమకు వద్దని ప్రజలు అనుకున్నారని బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని అన్నారు. మేధావివర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని మేధావివర్గం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో ప్రజా సమస్యలపై ప్రశ్నించేది బీజేపీ ఒక్కటేనని బండి సంజయ్ పేర్కొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్

హైదరాబాద్ ఫిబ్రవరి 8(నిఘా న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలపై బీఆర్ఎస్ ఫోకస్ పెట్టింది. లోకల్ బాడీ ఎన్నికలకు కేడర్‌ను గులాబీ పార్టీ సిద్ధం చేస్తోంది. శనివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో వికారాబాద్ జిల్లా నేతలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల ఎన్నికలపై కేడర్‌కు కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటాలని గులాబీ పార్టీ పట్టుదలతో ఉంది. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీకి దూరంగా బీఆర్ఎస్ ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలను ప్రభావితం చేసే స్థానిక సంస్థల ఎన్నికలపై కారు పార్టీ దృష్టి సారించింది. మాజీమంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశం ఆదివారం జరగనుంది. ఆదివారం ఉదయం 11గంటలకు తెలంగాణ భవన్‌లో ఈ సమావేశం నిర్వహించనున్నారు. బీసీల కులగణనతో పాటు ప్రస్తుత రాజకీయాలపై బీఆర్ఎస్ తరపున కార్యాచరణ ప్రకటించే అవకాశం ఉంది.

# బీజేపీకి కేజ్రీవాల్ అభినందనలు

మొదటి పేజీ తరువాయి...

తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆ పార్టీకి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన వీడియో సందేశమిచ్చారు. 'ఈ ఎన్నికల్లో ప్రజాతీర్పును మేము వినమ్రంగా అంగీకరిస్తున్నాం. ఈ సందర్భంగా అధికారంలోకి రానున్న బీజేపీకి అభినందనలు తెలియజేస్తున్నాను. ఓటు వేసిన ప్రజలకు వారు ఇచ్చిన హామీలను నెరవేరుస్తారని నేను ఆశిస్తున్నాను. మేము అధికారంలో ఉన్న పదేళ్లలో ఆరోగ్యం, విద్య మౌలిక సదుపాయాల కల్పన రంగాల్లో ఎన్నో పనులు చేశాం. అయితే ఇప్పుడు నిర్మాణాత్మక ప్రతిపక్షంగానే కాకుండా ప్రజల్లోనే ఉంటూ వారికి సేవ చేస్తూనే ఉంటాం. మేము అధికారం కోసం రాజకీయాల్లోకి రాలేదు. ప్రజలకు సేవ చేసే మాధ్యమంగా భావించే రాజకీయాల్లోకి వచ్చాం అని ఆయన పేర్కొన్నారు.

# చేజేతులా... చేతికి చిల్లు

మొదటి పేజీ తరువాయి...

ఎక్కడా ఖాతా తెరవనేలేదు. పోటీ బీజేపీ, ఆప్ మద్యే జరిగినట్లు ఫలితాలు వెల్లడించాయి. మొత్తంగా డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడబోతోంది. ఫలితాలపై బీజేపీ హర్షం వ్యక్తం చేయగా, ప్రజల తీర్పును స్వాగతిస్తున్నట్లు అరవింద్ కేజ్రీవాల్ ప్రక్రటించారు. ఇకపోతే ఫలితాల తీరును గమనిస్తే ముఖ్యంగా ఢిల్లీ లిక్కర్ స్కామ్ ఎఫెక్ట్ ఈ ఎన్నికల్లో స్పష్టంగా కనిపించింది. ఆప్ కీలక నేతలంతా ఒక్కొక్కరుగా ఓటమి పాలయ్యారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా మనీష్ సిసోడియా, సత్యేందర్ జైన్, సోమనాథ్ భారతి వంటి కీలక నేతలు ఓడిపోయారు. లిక్కర్ స్కామ్‌లో జైలుకెళ్లిని కేజ్రీవాల్, సిసోడియా, సత్యేందర్ జైన్ ఓడిపోవడం గమనార్హం. సాధారణంగా జైలుకు వెళ్లి వచ్చిన ఏ నాయకుడికైనా సానుభూతి వస్తుంది, అయితే ఢిల్లీ ఓటర్లు మాత్రం లిక్కర్ స్కామ్‌లో వీరి హస్తం ఉందని భావించినట్లు ఉన్నారు. అందుకే ముగ్గురిని కూడా చావుదెబ్బ తీశారు. తనను కావాలనే బీజేపీ టార్గెట్ చేస్తోందని కేజ్రీవాల్ పదేపదే ఆరోపించినప్పటికీ ఢిల్లీ ఓటర్లు నమ్మలేదు. లిక్కర్ స్కామ్‌కి తోడు శీష్ మహల్, ప్రభుత్వ వ్యతిరేకత, మధ్య తరగతి వర్గాలు బీజేపీ వైపు వెళ్లడం ఇవన్నీ ఆప్ ఓటమికి కారణమని చెప్పవచ్చు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌ని విచారిస్తున్న సీబీఐ, ఈడీలు ఈ కేసులో ఆప్ నేతల్ని అరెస్ట్ చేశారు. బెయిల్‌పై బయటకు వచ్చిన కేజ్రీవాల్ తన పదవికి రాజీనామా చేసి, అతిశీ మార్లెనాకు ఢిల్లీ పగ్గాలు అప్పగించి, అనధికార సీఎంగా పనిచేశారనే వాదనలు ఉన్నాయి. అయితే, తన నిజాయితీని ఢిల్లీ ప్రజలు నమ్ముతారని, మళ్లీ తననే అధికారంలోకి తీసుకువస్తారని కేజ్రీవాల్ భావించారు. తన నిజాయితీకి అసెంబ్లీ ఎన్నికలు రెఫరెండం అని, తనను కాపాడే బాధ్యత ఢిల్లీ ఓటర్లదే అని సెంటిమెంట్ కామెంట్స్ చేశారు. అయినా కూడా జైలుకు వెళ్లి వచ్చిన ముగ్గురు నేతలకు ఓటమి తప్పలేదు. ఇకపోతే కేజ్రీవాల్‌ను మాజీ సీఎం సాహిబ్‌సింగ్ వర్మ కుమారుడు బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ ఓడించి సంచలనం సృష్టించారు. ఎగ్జిట్ పోల్స్ అంచనాలను నిజం చేస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ ఓటర్లు భాజపాకు పట్టం కట్టారు. ఘన విజయాన్ని అందించారు. కమలదళం హెూరులో గత మూడు పర్యాయాలు అధికారంలో ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ కొట్టుకుపోయింది. శనివారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో భాజపా మ్యాజిక్ ఫిగర్ (36)ను దాటి 43 స్థానాల్లో విజయం సాధించింది. మరో ఐదు చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. అంటే 48 స్థానాల్లో కమలం హవా కనబర్చింది. వరుసగా నాలుగోసారి అధికారంలోకి రావాలనుకున్న ఆమ్ ఆద్మీ పార్టీ ఆశలకు భాజపా గండికొట్టింది అంతేకాదు. ఆప్ అధినేత కేజ్రీవాల్ సహా పలువురు పార్టీ పెద్దలకూ ఓటమి తప్పలేదు. ఫలితాల్లో ఆప్ 19 చోట్ల విజయం సాధించింది. మరో 3 చోట్ల ఆధిక్యంలో కొనసాగుతోంది. మొత్తంగా 22 స్థానాలకు పరిమితమైంది. ఇక, కాంగ్రెస్ ఈ ఎన్నికల్లోనూ ఏ మాత్రం ప్రభావం చూపించలేక పోయింది. కనీసం ఒక్క స్థానంలోనూ ఆధిక్యం సాధించలేక పోయింది. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ఆప్ జాతీయ కన్వీనర్ కేజ్రీవాల్ న్యూఢిల్లీ స్థానం నుంచి ఓటమి చవి చూశారు. భాజపా అభ్యర్థి పర్వేశ్ వర్మ చేతిలో 4,089 ఓట్ల తేడాతో పరాజయం పాలయ్యారు. ఇదే




స్థానంలో పోటీ చేసిన మాజీ సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్‌కు 4,568 ఓట్లు రావడం గమనార్హం. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి, ఆప్ సీనియర్ నేత మనీశ్ సిసోదియా జంగ్‌పురాలో విజయం దక్కలేదు. తన సమీప భాజపా అభ్యర్థి తర్వీందర్ సింగ్ చేతిలో కేవలం 675 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ, కాల్‌కాజీ నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. ఆది నుంచి వెనుకంజలో ఉన్న ఆమె చివరి రౌండ్లలో అనూహ్యంగా పుంజుకున్నారు. భాజపా అభ్యర్థి రమేశ్ బిధూరిపై 3,521 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఆప్ సీనియర్ నేత సత్యేంద్ర జైన్ షాకూరి బస్తీలో ఓటమి పాలయ్యారు. ఇక్కడ భాజపా అభ్యర్థి కర్నాల్ సింగ్ 20,998 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ గ్రేటర్ కైలాష్ స్థానంలో పరాజయం పాలయ్యారు. ఈ స్థానంలో భాజపా నాయకురాలు శిఖా రాయ్ 3,188 ఓట్ల తేడాతో నెగ్గారు. బిజ్వాసన్ నియోజకవర్గం నుంచి భాజపా నేత కైలాశ్ గెహ్లాత్ విజయం సాధించారు. తన సమీప ఆప్ అభ్యర్థి సురేందర్ భరద్వాజ్‌పై 9,833 ఓట్లతో గెలుపొందారు. భాజపా నేత అర్విందర్ సింగ్ లవ్లీ గాంధీ నగర్‌లో విజయం సాధించారు. ఆప్ అభ్యర్థిపై 12,748 ఓట్ల మెజార్టీతో నెగ్గారు.

# రైతు భరోసా రాకుంటే అధికారులను కలవండి

**కొత్తవారు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలి**

**సాగు యోగ్యమైన భూములకే రైతు భరోసా**

**అయినా పెరిగిన రైతుల సంఖ్య**

హైదరాబాద్ ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించిన పథకాల్లో రైతు భరోసా ఒకటి. ఈ పథకం కింద రాష్ట్రంలోని రైతులకు ఏడాదికి రెండు సీజన్ లలో ఎకరానికి రూ. 6వేలు చెప్పున పెట్టుబడి సాయం అందిస్తోంది. తొలి విడతలో ఎకరం భూమి ఉన్న రైతుల ఖాతాల్లో నగదు జమ చేయడం ప్రారంభించారు. క్రమంగా సాగుకు యోగ్యమైన భూమి ఉన్న అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులను జమ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. రైతుల సంఖ్య పెరిగింది.. బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన రైతు బంధు పథకాన్ని పూర్తిగా ప్రక్షాళన చేసి సాగుకు యోగ్యం కాని భూములను తొలగించారు. దీంతో రైతు భరోసా నిధుల జమకు కొంత ఆలస్యం అయింది. అయితే పెట్టుబడి సాయం పొందే రైతుల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధికారుల లెక్కలు చెప్తున్నాయి. జనవరి 26న రైతు భరోసా పథకం ప్రారంభోత్సవంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 32 జిల్లాలో 563 గ్రామాల్లో 9లక్షల 48వేల 333 ఎకరాలకు రూ.4,41,911 మంది అన్నదాతలకు రూ. 6వేల చొప్పున రూ. 569 కోట్ల పెట్టుబడి సాయం అందించారు. తొలుత ఎకరం భూమి ఉన్న రైతులు, ఆ తర్వాత ఆపైన ఉన్నవారికి క్రమంగా నగదు జమ అవుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. రైతు భరోసా డబ్బులు రాలేదా, రైతు భరోసా డబ్బులు జమ కాని రైతులు సంబంధిత ఏఈఓ,ఏఓ లను సంప్రదించాలి. వాళ్లు సాంకేతిక కారణాలు ఏమైనా ఉన్నాయా, చూసి వాటిని పరిష్కరించి సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారని అధికారులు సూచించారు. అంతేకాక కొత్తగా అంటే జనవరి 1 వరకు పాసు పుస్తకాలు పొందిన రైతులు రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో మరి కొంత మంది అన్నదాతలకు రైతు భరోసా అందనుంది.

# కాంగ్రెస్‌కు గెలవాలన్న లక్ష్యం లేదు

**ఎంతసేపూ బీజేపీని ఓడించాలనేదే వారి ధ్యేయం**

**అవినీతిని సహించేది లేదన్న ఢిల్లీ ప్రజలు**

**ఆప్ ఓటమికి అవినీతే కారణమన్న కిషన్ రెడ్డి**

హైదరాబాద్ ఫిబ్రవరి 8(నిఘా న్యూస్): అవినీతికి వ్యతిరేకంగా పోరాడుతామని రాజకీయాల్లోకి వచ్చిన ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ చివరికి ఆయనే అవినీతికి చిరునామాగా మారిపోయారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. అవినీతిలో మునిగిన కారణంగానే ఢిల్లీ ప్రజలు తిరస్కరించి ఓడించారని అన్నారు. చివరకు లిక్కర్ స్కామ్‌లో కూడా తేలియాడారని అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అవినీతిలో కూరుకుపోతే ఏం జరుగుతుందో ఢిల్లీ ఫలితాలు ఉదాహరణ అని పేర్కొన్నారు. 'కేజ్రీవాల్, సిసోడియా లాంటి నేతలను ఢిల్లీ ప్రజలు ఓడించారు. కాంగ్రెస్ దీనస్థితి చూస్తే అందరికీ జాలి కలుగుతోంది. రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్‌కు ఇది ఎన్నో ఓటమో లెక్కపెట్టాలి. ఢిల్లీ లో వరుసగా 3 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ డకౌట్ అయ్యింది. అసలు గెలవాలనే ఆలోచన కాంగ్రెస్‌కు ఎప్పుడూ ఉండదు. మోదీని, భాజపాను ఓడించాలని మాత్రమే రాహుల్‌గాంధీ ఆలోచిస్తారు. రాజ్యాంగం చేతిలో పట్టుకుని తిరగటం కాదు.రాజ్యాంగ విలువలు పాటించాలి. కేజ్రీవాల్ నాయకత్వంలోనే ఢిల్లీ లో లిక్కర్ స్కామ్ జరిగిందని ప్రజలు నమ్మారు. లిక్కర్ స్కామ్‌పై ఢిల్లీ ప్రజలు తీర్పు ఇచ్చారు. ఇక కోర్టు తీర్పు రావాల్సి ఉంది. ఎన్ని ఉచితాలు ఇస్తామన్నా కేజ్రీవాల్‌ను ప్రజలు నమ్మలేదు. జైలు నుంచే పరిపాలన చేసిన కేజ్రీవాల్ డ్రామాలను ప్రజలు తిప్పికొట్టారు. పదేళ్లుగా అభివృద్ధికి నోచుకోని ఢిల్లీ లో ఇకపై అభివృద్ధి జరగనుంది' అని కిషన్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపాకు భారీ విజయాన్ని కట్టబెట్టినందుకు అక్కడి ప్రజలకు ఎంపీ ఈటల రాజేందర్ అభినందనలు తెలిపారు. కేజ్రీవాల్ పాలనలో ఢిల్లీ ప్రజల జీవన ప్రమాణాలు ఏమాత్రం బాగుపడలేదన్నారు. లిక్కర్ స్కామ్‌లో కేజ్రీవాల్ ఇరుక్కుపోయి ఢిల్లీ ప్రజల పరువు తీశారన్నారు. కేజ్రీవాల్ విధానాలను ఢిల్లీ ప్రజలు తిరస్కరించారనే దానికి ఈ ఫలితాలే నిదర్శనమన్నారు. కాంగ్రెస్ పార్టీపైన దేశ ప్రజలకు నమ్మకం లేదన్నారు. మోదీ పాలన వల్లే దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. రాబోయే కాలంలో తెలంగాణలో కాషాయ జెండాను ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు.



# బీసీ సంఘాల సూచనలపై సీఎంతో చర్చిస్తాం

**రాజకీయ లబ్ధికోసమే**

**భాజపా, భారాసలు కులగణన చేయలేదు**

**బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్: రాజకీయ లబ్ధికోసమే బీసీలను అణచివేసేందుకు భాజపా, భారాస పార్టీలు కులగణన చేయలేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. సామాజిక న్యాయం కోసం పారదర్శకంగా పనిచేస్తోన్న తమ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కులగణన ద్వారా సామాజిక న్యాయం జరుగుతుందని పొన్నం ప్రభాకర్ పునరుద్ఘాటించారు. అట్టడుగు వర్గాలకు న్యాయం చేయడానికి ఎలాంటి దాపరికాలు లేకుండా, సలహాలు, సూచనలు ఎవరు ఇచ్చినా స్వీకరిస్తామన్నారు. బీసీ సంఘాల నేతలు, మేధావులతో మంత్రి పొన్నం సమావేశమై... కులగణనపై అనుమానాలను నివృత్తి చేశారు. గతేడాది ఫిబ్రవరిలో కేబినెట్ నిర్ణయించినప్పటికీ... పార్లమెంటు ఎన్నికల వల్ల కొంత ఆలస్యమైందని వెల్లడించారు. సర్వే కోసం రూ.160 కోట్లు ప్రభుత్వం కేటాయించిందని, హైదరాబాద్ లాంటి నగరాల్లో కొంత ఇబ్బంది ఏర్పడినప్పటికీ రాష్ట్రవ్యాప్తంగా సర్వే సజావుగా జరిగిందన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో దేశంలోనే మొదటిసారిగా కులగణన సర్వేను పారదర్శకంగా నిర్వహించినట్లు వివరించారు. రాజకీయ రిజర్వేషన్లు, బీసీ సాధికారత, బీసీ డిక్లరేషన్ అమలుపై బీసీ సంఘాల నుంచి సూచనలు స్వీకరించిన మంత్రి.. వాటిపై సీఎంతో చర్చించనున్నట్లు హామీ ఇచ్చారు. సమావేశంలోఎంపీ సురేష్ షెట్కర్, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ సీనియర్ నేతలు మధుయాష్కి, అంజన్ కుమార్ యాదవ్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, బీసీ సంఘాల నేతలు ఆర్ కృష్ణయ్య, శ్రీనివాస్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ ఛైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్ రావు, మాజీ ఐఏఎస్ చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్‌లో ఉన్న రూ.408.40 కోట్లు చెల్లించండి

మొదటి పేజీ తరువాయి...

మార్గదర్శకాలు జారీ చేయాల్సిందిగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ని భట్టి కోరారు. తెలంగాణ ప్రభుత్వానికి ఏపీ ప్రభుత్వం చెల్లించాల్సిన రూ.408.40 కోట్లు తిరిగి చెల్లించేలా పనులు వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 విభాగం 94(2) ప్రకారం, వెనకబాటు జిల్లాల కోసం తెలంగాణకు ప్రత్యేక సహాయ నిధి విడుదల చేయాలని భట్టి కోరారు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని విభాగం 56(2) ప్రకారం, రూ.208.24 కోట్లు తెలంగాణకు తిరిగి చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి తెలంగాణ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయించిన అదనపు బాధ్యత మేరకు రావాల్సిన మొత్తానికి సంబంధించిన అంశంపైనా చర్చ సాగింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014 కింద నిధుల బదిలీ కోరుతూ కేంద్రమంత్రికి డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పవర్ యుటిలిటీల మధ్య పెండిం గ్‌లో ఉన్న బకాయిల పరిష్కారం చేయాలని కోరారు. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం నుంచి ప్రాయోజిత పథకాల నిధుల విడుదలలో జరిగిన కేటాయింపు పొరపాటును సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెంట స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, రెసిడెంట్ కమిషనర్ గౌరవ్ ఉప్పల్, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.

# ఢిల్లీలో గెలిచామంటే దేశమంతా దీవించినట్లే!

మొదటి పేజీ తరువాయి...

ఇది అంతం అన్నారు. మూడో సారి లోక్ సభ ఎన్నికల్లో విజయం సాధించాం. మోదీ గ్యారంటీలను ఢిల్లీ ప్రజలు నమ్మారు. షార్ట్ కట్ రాజకీయాలకు షాకిచ్చి ఢిల్లీ ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కార్ ను తెచ్చుకున్నారని ప్రధాని మోదీ అన్నారు. ఢిల్లీ లో విజయం సామాన్య విజయం కాదు. వికసిత్ రాజధానిగా మార్చే అవకాశం మాకు ఇచ్చారు. ఢిల్లీ ని అభివృద్ధి చేసి ప్రజల రుణం తీర్చుకుంటాం. మా పార్టీపై నమ్మకం ఉంచిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు. ఢిల్లీ ప్రజలు చూపించిన ప్రేమను అనేక రెట్లు పెంచి తిరిగిస్తాం. పదేళ్ల కష్టాలు, సమస్యల నుంచి ఢిల్లీ కి విముక్తి లభించింది. పదేళ్లపాటు ఢిల్లీ ని అహంకారంతో పరిపాలించారని అన్నారు. ఇక నుంచి ఢిల్లీ లో వికాస్, విజన్, విశ్వాస్ నినాదాలతో పరిపాలన. ఢిల్లీ విజయానికి కష్టపడిన కార్యకర్తలకు అభినందనలు. నిజమైన విజేతలు ఢిల్లీ ప్రజలే. అడ్డదారుల్లో వచ్చిన వారికి ప్రజలు షాక్ ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికల్లో వరుసగా 3 సార్లు మొత్తం సీట్లు మాకే ఇచ్చారు. డబుల్ ఇంజిన్ సర్కారుపై ఇక్కడి ప్రజలు నమ్మకం ఉంచారు. హరియాణా, మహారాష్ట్రలో కూడా గొప్ప విజయం సాధించాం అన్నారు. ఢిల్లీ మామూలు నగరం కాదు.. మినీ భారత్. ఢిల్లీలో గెలిచామంటే దేశమంతా భాజపాను దీవించినట్లే. ఢిల్లీ అభివృద్ధికి నాది గ్యారెంటీ. మెట్రో పనులు ముందుకెళ్లకుండా ఆప్ నేతలు అడ్డుకున్నారు. ఆయుష్మాన్ భారత్ లాభం ఢిల్లీ ప్రజలకు దక్కకుండా చేశారు. ఢిల్లీ లో అభివృద్ధికి ఎవరు అడ్డు పడుతున్నారో ప్రజలు గ్రహించారు. అన్నీ ఆలోచించే ప్రజలు డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకున్నారు. ఢిల్లీ అభివృద్ధి కోసం పగలు, రాత్రి పనిచేస్తాం. పూర్వాంచల్ ప్రజల ప్రేమ, విశ్వాసం ఎప్పటికీ మరిచిపోలేం. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిజమైన అభివృద్ధి చూడొచ్చు. మన పనితీరు చూసే అనేక రాష్ట్రాల్లో మళ్లీ మనకే అధికారం కట్టబెట్టారు. హరియాణాలో సుపరిపాలనకు నాంది పలికాం. మహారాష్ట్ర రైతులకు అన్ని విధాలా అండగా ఉన్నాం. ఏపీలో చంద్రబాబు తన ట్రాక్ రికార్డు నిరూపించుకున్నారు. సుపరిపాలన ఫలాలు పేదలు, మధ్యతరగతి ప్రజలకు దక్కాయి. ఢిల్లీ మెట్రోను మొట్టమొదట మేమే ప్రారంభించాం. అనేక నగరాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేస్తున్నాం. ఢిల్లీ ని వాయుకాలుష్యం, పారిశుధ్య సమస్యలు పీడిస్తున్నాయి. ఢిల్లీ ని సరికొత్త ఆధునిక నగరంగా మారుస్తాం' అని మోదీ హామీ ఇచ్చారు. ఇక కాంగ్రెస్ జీరోతో పోటీ పడిందని ఎద్దేవా చేశారు. రాహుల్ గతకొంతకాలంగా హిందూగా నటించే ప్రయత్నం చేసి భంగపడ్డారని అన్నారు. ఢిల్లీలో చరిత్రాత్మక విజయం సాధించాం. ఈ విజయం కోసం కార్యకర్తలు ఎంతో కృషి చేశారని, వారికి కృతజ్ఞతలని అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. మోదీ నేతృత్వంలో పార్టీ వరుస విజయాలు సాధిస్తోంది. ఢిల్లీ ప్రజలు మా పార్టీపై విశ్వాసం ఉంచారు. మొన్నటి లోక్‌సభ ఎన్నికల్లోనూ ఢిల్లీ ప్రజలు మా వెంట ఉన్నారు. 7 లోక్‌సభ సీట్లలోనూ మా పార్టీని గెలిపించారు. పేదలు, బలహీనవర్గాల జీవితాల్లో మార్పు తేవడమే మోదీ లక్ష్యం. ఢిల్లీ లో సుపరిపాలన అందించేందుకు కట్టుబడి ఉన్నాం. ఢిల్లీ ప్రజలు సురక్షితమైన తాగునీరు, మంచి రహదారులు కోరుకుంటున్నారు. ఆమ్‌ఆద్మీ పార్టీ అబద్ధాలు ఆడే పరిశ్రమ లాంటిదని ఎద్దేవా చేశారు.

# ఆర్ఎస్ ప్రవీణ్, కేటీఆర్... ఇద్దరిదీ ఒకే మైండ్ సెట్

మొదటి పేజీ తరువాయి...

లేకుండా పనిచేయాలన్నారు. ప్రతిపక్షంలో ఉన్న మనపార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి, తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శనివారం జరిగిన సిర్పూర్ కాగజ్‌నగర్ బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమావేశం కోసం 400 కిలోమీటర్లు ప్రయాణం చేసి వచ్చిన పార్టీ కార్యకర్తలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అధికారం లేకున్నా, అర్ధ రూపాయి డబ్బులు ఇవ్వకున్నా, కేసీఆర్ మీద ప్రేమతో 400 కిలోమీటర్లు ప్రయాణించి హైదరాబాద్ వచ్చిన ప్రతి ఒక్క సోదర సోదరీమణునికి ఏమిచ్చి రుణం తీర్చుకోగలుగుతామని అన్నారు. అందరికీ వెలుగునిచ్చే సూర్యుడు కూడా అప్పుడప్పుడు మబ్బుల చాటుకు వెళ్లొస్తాడని, అలాగే కేసీఆర్ కూడా ప్రజల ఆశీర్వాదంతో తిరిగి అధికారంలోకి వస్తారని ధీమా వ్యక్తం చేశారు. సిర్పూర్ కాగజ్ నగర్‌తో తనకు వ్యక్తిగతంగా అనుబంధం ఉన్నదని కేటీఆర్ తెలిపారు. 2006 నుంచి 2009 వరకు అక్కడ పార్టీ బలోపేతం కోసం పని చేశానని గుర్తుచేశారు. 2009లో శాసనసభ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా పది సీట్లు మాత్రమే గెలిచినా సిర్పూర్ కాగజ్ నగర్ లో కూడా గులాబీ జెండా ఎగిరిందని అన్నారు. కాగజ్ నగర్ లో ఉన్న ప్రత్యేకమైన ప్రేమతో అక్కడ ఉన్న ఏకైక పరిశ్రమ కాగజ్‌నగర్ పేపర్ మిల్లును తెరిపించేందుకు అన్ని రకాలుగా ప్రయత్నం చేశానని చెప్పారు. పేపర్ మిల్లును ఓపెన్ చేసేందుకు ముంబై, కలకత్తా వంటి అనేక ప్రాంతాల్లో పర్యటించి అనేక కంపెనీలను కలిసి జేకేతో మాట్లాడి పేపర్ మిల్లును తిరిగి ఓపెన్ చేయించానని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్న మన పార్టీతో కలిసి నడిచేందుకు ముందుకు వచ్చిన నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని కేటీఆర్ అన్నారు. తెలంగాణ సమాజం గురించి. తెలంగాణ అభివృద్ధి గురించి భవిష్యత్తు తెలంగాణ గురించి ప్రవీణ్ కుమార్ ఆలోచనలు నా ఆలోచనలు దాదాపు ఒకే రకంగా ఉన్నాయని తెలిపారు. అధికారంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇచ్చిన అనేక అవకాశాలను, పదవులను వదులుకొని బహుజన అభివృద్ధి కోసం మన పార్టీలో ఆయన చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌తోనే బహుజనుల అభివృద్ధి జరుగుతుందని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నమ్మారని అన్నారు.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నాయకత్వంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్ నగర్ కార్యకర్తలు పనిచేసి అద్భుతమైన ఫలితాలను సాధించాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. కాగజ్ నగర్ లో కమిట్మెంట్ ఉన్న నాయకులు చాలామంది ఉన్నారని తెలిపారు. కాగజ్ నగర్ నియోజకవర్గంలో ఉన్న ఏడు మండలాల్లో గులాబీ జెండా ఎగరాలని ధీమా వ్యక్తం చేశారు.

# రేపు బ్యాంకర్లతో బాబు సమావేశం

**విజన్ డాక్యుమెంట్ తదితర అంశాలపై చర్చ**

అమరావతి ఫిబ్రవరి 8(నిఘా న్యూస్): ఏపీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు, రుణాలు అందించి వారికి అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. దీనిలో భాగంగానే ఈ నెల 10వ తేదీన సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశం జరుగనున్నది. 229, 230 వ బ్యాంకర్ల సమావేశాలను ఒకేసారి నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా గత ఏడాది అక్టోబరు 17 తేదీన ఎస్ఎల్ బీసీ సమావేశం జరిగింది. ఎల్లుండి జరగబోయే సమావేశంలో వికసిత్ ఆంధ్రప్రదేశ్ 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలు, పీ4 విధానం అమలు అంశాలపై ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది.ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై సమీక్ష, 228 వ బ్యాంకర్ల సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, యాక్షన్ టేకెన్ రిపోర్టు పైన ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. టిడ్కో ఇళ్లు, డ్వాక్రా రుణాలు, ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, పీఎం స్వానిధి లాంటి కేంద్ర పథకాలపైనా సమీక్షించనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో బ్యాంకింగ్ నెట్వర్క్ డిజిటల్ జిల్లాల అంశంపైనా ఎస్ఎల్ బీసీ చర్చించనున్నది. ఈ సమావేశానికి వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, ఇతర శాఖల మంత్రులు ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## తెలంగాణలోనూ ఢిల్లీ ఫలితాలు ఖాయం

### బిజెపి నాయకుడు బరిగల రాజు గౌడ్




**మహేశ్వరం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** బిజెపి పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఢిల్లీ ప్రజలు పట్టం కట్టారని బిజెపి సీనియర్ నాయకుడు బరిగల రాజు గౌడ్ అన్నారు. భారతదేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి పార్టీ ఘనవిజయం సాధించడంతో మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు బరిగెల హేమలత రాజు గౌడ్ ఆధ్వర్యంలో నేతాజీ చౌరస్తాలో విజయోత్సవ సంబరాలు చేశారు. టపాసులు పేలుస్తూ సంబరాలు నిర్వహించారు. మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా రాజ గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ చేస్తున్న అభివృద్ధికి దేశ ప్రజలు పట్టం కట్టారన్నారు. రానున్న రోజులలో తెలంగాణ రాష్ట్రంలోనూ బిజెపి జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ప్రజలు తిప్పి కొట్టే పరిస్థితి ఏర్పడిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఘన విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజి కౌన్సిలర్లు రాజమోని రాజు ముదిరాజ్, జాపాల భావన సుధాకర్, బిజెపి నాయకులు రాచ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రామంతపూర్ లో బిజెపి విజయోత్సవ సంబరాలు

### డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా



**రామంతపూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ ఢిల్లీలో విజయదుందుభి మోగించిన సందర్భంగా రామంతపూర్ డివిజన్ లో రామంతపూర్ మెయిన్ రోడ్డు పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో మిఠాయిలు పంచి, టపాసులు పేల్చి ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు వంగాల సంతోష్ గుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన సంబరాల్లో ముత్తినేని జగదీష్, బుర్ర రాజేశ్వర్, రేవు నరసింహ కురుమ, జగన్ యాదవ్, ఉలుగొండ నారాయణ దాస్, నాగేష్ గుప్తా, వేముల తిరుపతయ్య, ఉపేందర్ యాదవ్, దానయ్య, పలుగుల అంజయ్య పటేల్, సౌళ్ళ శ్రీనివాస్, శైలేందర్, ఆది సత్యనారాయణ, తమ్మలి రవి, కల్మ కళ్ళ లింగం, దర్శనాల సుధాకర్, తాళ్ల మంగమ్మ, అంబటి భాగ్యలక్ష్మి, వీణ, శీలం సుధ, ఆనందరావు, పత్రి శ్రీనివాస్, మల్లికార్జున్, మసిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రమేష్ గుప్తా, గోసుల మధు, జ్ఞానేశ్వర్, అనిల్ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అక్రమ రేషన్ బియ్యం స్వాధీనం



**నారాయణపేట, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో అప్పిరెడ్డిపల్లికి చెందిన అనంతయ్య అనే వ్యక్తి చుట్టుపక్కల ఇళ్ల నుండి రేషన్ బియ్యం సేకరించి సుభాష్ రోడ్ లో రేకుల షెడ్డులో నిల్వ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్, నారాయణపేట పోలీసులు దాడులు నిర్వహించి 10 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. డిటి కాలప్ప పంచనామా అనంతరం అనంతయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏ ఎస్ ఐ అంజిలయ్య తెలిపారు. నారాయణపేట జిల్లాలో అక్రమంగా పిడిఎస్ రైస్ నిల్వ ఉంచిన, రవాణా చేసిన, ఇతరుల అమ్మిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పది, ఇంటర్ లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

### మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసచారి



**పెబ్బేరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** పదో తరగతి, ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మోడల్ స్కూల్ అడిషనల్ డెట్కరెక్టర్ శ్రీనివాసాచారి అన్నారు. శనివారం పెబ్బేరు పట్టణంలోని మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను అడిషనల్ డైరెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కళాశాలలో జరుగుతున్న ప్రాక్టికల్స్ ను పరిశీలించారు. జాతీయ స్థాయిలో క్రికెట్ లో ప్రథమ స్థానం పొందిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిరోజు వేకువ ఝామునే లేచి కఠినమయిన సబెక్ట్ లను సాధన చేయాలని, ఉపాధ్యాయులు ఇచ్చిన ముఖ్యమైన ప్రశ్నలను సాధన చేయాలని సూచించారు. పదో తరగతి,ఇంటర్ లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు.ప్రిన్సిపాల్ స్టాఫ్ పిల్లల అభివృద్ధికి బాటలు వేయాలని,మోడల్ స్కూల్ ఎన్ రోల్ మెంట్ ను పెంచడానికి కృషి చేయాలని సూచించారు. ఇంగ్లీష్ ల్యాబ్ ను పరిశీలించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు.కార్యక్రమంలో డిప్యూటి డైరెక్టర్ దుర్గాప్రసాద్,ఎ.ఎ.ఎమ్ ఓ రవికుమార్,మండల విద్యాధికారి జయరాములు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డా.తూర్పింటి నరేశ్ కుమార్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో బీజేపీ విజయోత్సవ వేడుకలు

### బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్



**,శ్రీకాళహస్తి ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి పట్టణంలోని బెరివారి మండపం కూడలి వద్ద బీజేపీ నేత కోలా ఆనంద్ నేతృత్వంలో భారీ స్థాయిలో విజయోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో డబుల్ ఇంజన్ సర్కారు వలన ఢిల్లీ అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని తెలిపారు. కాంగ్రెస్ దేశాన్ని నాశనం చేస్తే.. కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారు. వాయు, రాజకీయ కాలుష్యంతో కలుషితం జరిగిందన్నారు. ఈ గెలుపు ఢిల్లీ అభివృద్ధికీ మలుపు అని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు కొండేటి గోపాల్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్వీ రమణ, పట్టణ అధ్యక్షులు ఆర్. హరీష్ రెడ్డి, వేదం కృష్ణయ్య, చిలకా రంగయ్య, సొట్ట సుకుమార్, బగీర్తి వెంకటేష్, కోలా గోవర్ధన్, కుప్ప ప్రసాద్, ధర్మయ్య యాదవ్, కూనాటి నాగరాజు, కోనేటి అయ్యప్ప, మోదుగుల నాగరాజు, రాఘవలు నాయుడు, హరీష్, మురళీ, వెంకటసుబ్బయ్య, పుణ్యం ఢిల్లీ కుమార్ రెడ్డి, అముదాల మునిరాజ, కటికం చెందు, లింగబతిన గోపాల్, డక్కిలి శివ, నారాయణ, బొక్కసం యుగంధర్, కనపర్తి రవి తేజ, చొక్కాని రవిచంద్ర, పుచ్చకాయలు రమేష్ యాదవ్, హరి, ఢిల్లీ రాజనాల, బిందు కుమార్, చిత్తికాటు బాలాజీ, గిరిధర్ సాయి, చైతన్య, సిద్ధూ, ప్రదీప్, తులసి, పవన్, నాని, గాలి రమేష్ నాయుడు, అబ్దుల్లా, పేట సుబ్రమణ్యం తదితులున్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు డిజిటల్ బోధన



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్‌లో నవ యువ యూత్ క్లబ్ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటోంది. ఈ క్రమంలో పద్మశాలి పురానికి చెందిన భవాని కేబుల్ అండ్ ఇంటర్నెట్ యజమాని రాము యాదవ్ నేతాజీ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లోని విద్యార్థులకు డిజిటల్ క్లాస్ నిర్వహణకు ఉచిత ఇంటర్నెట్ సదుపాయం అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ఉపాధ్యాయులు ఆయన సేవా మనోభావాన్ని కొనియాడుతూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందని ప్రశంసించారు. పాఠశాల తరపున రాము యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.నవ యువ యూత్ క్లబ్ తరపున అధ్యక్షుడు ఏర్వ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు రమేష్ రెడ్డి, సహాయ కార్యదర్శి కొంపల్లి జగదీష్, కిషోర్ రెడ్డి రాము యాదవ్‌ను అభినందించి, సమాజానికి ఇలాంటి సేవల ద్వారా మేలు కలిగించాలని ఆకాంక్షించారు. "మానవ సేవే మాధవ సేవ"నినాదంతో యువత ముందుకు వస్తే సమాజం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, లక్ష్మి, మమత,యాదమ్మ పాల్గొని, విద్యార్థులకు అందిస్తున్న సహాయాన్ని ప్రశంసించారు. సేవా కార్యక్రమాలు మరింత విస్తరించి, మరిన్ని సేవలను విద్యార్థులకు లబ్ధి చేకూర్చాలని ఆకాంక్షించారు.

# లక్ష్మణ్ రావుకు మద్దతుగా ఆత్మీయ సమావేశం



**కూచిపూడి. ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఉద్యోగ, కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, మహిళ, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల బలపరిచిన కృష్ణా, గుంటూరు ఉమ్మడి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కె. ఎస్ లక్ష్మణరావుకు అఖండ విజయం చేకూర్చాలని కోరుతూ మొవ్వ మండలం ప్రజా సంఘాల, కార్మిక, ఉద్యోగ, యు టి ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్త సమావేశం జరిగింది.కూచిపూడిలో యు టి ఎఫ్ గౌరవ అధ్యక్షులు పాగోలు రమేష్ అధ్యక్షతన జరిగినది. అన్ని వర్గాల సమస్యలపై చట్టసభల్లో ప్రస్తావించే గొప్ప ఎమ్మెల్సీ లక్ష్మణరావు. కావున మండలంలో అన్ని గ్రామాల్లో ఓటర్ గా నమోదు చేయించుకున్న పట్టభద్రులు తమ పవిత్రమైన ఓటును ఈ నెల 27 వ తేదీన జరిగే పోలింగ్ లో లక్ష్మణరావు కి ప్రథమ ప్రాధాన్యత ఓటును (1)వేసి శాసనమండలికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రత్నగిరి, రవీంద్రబాబు, సిఐటియు మండల నాయకులు కాకి రాజశేఖర్, కొడాలి శ్రీనివాస్ రావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం, చిన్ని, ఎస్తేరు రాణి, రైతు సంఘం నాయకులు మద్దుల బసవరావు, కౌలు రైతులు సంఘం మండల నాయకులు బొల్లా సుబ్రహ్మణ్యం, మద్దాల నాగభూషణం, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు, గీత కార్మిక సంఘం నాయకులు ఉప్పలపు వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు. ముందుగా సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి లక్ష్మణరావు పరిచయ కరపత్రాన్ని ఆవిష్కరించారు.

### కోటిన్నర నిధులతో..

# మున్నూరు కాపు, రెడ్డి శ్మశాన వాటికల అభివృద్ధి

### ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత రెడ్డి



**ఉప్పల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లో రాజకీయాలకు, కులాలకు అతీతంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా కార్పొరేటర్ రజిత రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ లోని మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటికను రెండు విడతల్లో రూ.కోటిన్నర నిధులతో అభివృద్ధి చేసినట్టుగా తెలిపారు.ఇదే తరహాలో డివిజన్లోని మిగతా స్మశాన వాటికలను అభివృద్ధి చేయడంతో పాటు మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నట్టుగా చెప్పారు. కమాన్ ను ప్రారంభించిన కార్పొరేటర్ ఉప్పల్ కు చెందిన కీర్తిశేషులు నయాబ్ హనుమంతు పేరున వారి కుమారుడు నయాబ్ వెంకటేష్ వారి తండ్రి జ్ఞాపకార్థం కమాన్ ను నిర్మించారు. దీనిని శనివారం కార్పొరేటర్ రజితా రెడ్డి ప్రారంభించారు. కార్పొరేటర్ కు ఘన సత్కారం కార్పొరేటర్ రజిత రెడ్డిని మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటిక ప్రతినిధులు ఘనంగా సత్కారం చేశారు. ఉప్పల్లోని లక్ష్మారెడ్డి కాలనీలో శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. మున్నూరు కాపు, రెడ్డి స్మశాన వాటిక అభివృద్ధికి మొదటి విడతగా రూ.కోటి 5 లక్షలు, రెండో విడతలో రూ.45 లక్షల నిధులను మంజూరు చేయించి అభివృద్ధి చేసినందుకు శ్మశాన వాటిక ప్రతినిధులు ఈ సందర్భంగా రజితా రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బ నర్సింహా రెడ్డి, మేకల హనుమంత్ రెడ్డి మేకల వెంకట్ రామ్ రెడ్డి, శామీర్పేట్ ధర్మా రెడ్డి,మేకల మధుసూదన్ రెడ్డి గోనె అర్జున్ రెడ్డి గోనె ప్రభాకర్ రెడ్డి వాకిటి బుచ్చి రెడ్డి బాకారం లక్ష్మణ్ సల్ల ప్రభాకర్ రెడ్డి లింగంపల్లి రామకృష్ణ తుమ్మల దేవి రెడ్డి అంజిరెడ్డి నాగిరెడ్డి, నాయబు లక్ష్మమ్మ, నాయబు వెంకటేష్,ఉల్చ రాజు, సుక్క చంద్రమోహన్, రోకట్ రామ్, ఉల్చ మల్లేష్,తుమ్మల రాజేందర్ రెడ్డి, ఏసురు యాదగిరి, మస్కా సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కబడ్డీ ఖోఖో క్రీడలు ప్రారంభం





### ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్పోర్ట్ మీట్స్ లో భాగంగా మూడవ రోజున ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి పాల్గొని కబడ్డీ గర్ల్స్, ఖోఖో బాయ్స్ క్రీడలను ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో దాదాపుగా 70 ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ,ఖోఖో,లతో పాటు 200 మీటర్స్ రన్నింగ్ 400 మీటర్స్ రిలే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్మా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు కే శ్రీనివాస చారీ ప్రధాన కార్యదర్శులు జి.తిరుపతి రెడ్డి కే.నర్సి రెడ్డి కోశాధికారి కే శ్రీకాంత్ గండిమైసమ్మ అధ్యక్షులు బి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి అంబ దాస్, కోశాధికారి సంజయ్ బాచుపల్లి మండల అధ్యక్షులు ఆదినారాయణ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ వనజ జిల్లా కోశాధికారి పరశురామ్ గౌడ్ మండల వైస్ ప్రెసిడెంట్లు ఛాయాదేవి పవన్ కుమార్ మేరీ రేణుక కే శ్రీనివాస్ పర్వీన్ సుల్తానా సారిక మండల జాయింట్ సెక్రటరీలు సుబ్బా రెడ్డి రవి రాజా బల్వన్త్ అరుంధతి శకుంతల సాయి కుమార్ రాష్ట్ర బాధ్యులు ఈశ్వర్ రెడ్డి బాలరాజు, జి యస్ రాజు జిల్లా బాధ్యులు షబానా అఫ్రోజ్, వివిధ పాఠశాలల కరెస్పాండెంట్లు పాల్గొన్నారు.

## త్వరలో అందుబాటులోకి రాజీవ్ పార్కు

### మరమ్మతు పనులను పరిశీలించిన కార్పొరేటర్ ప్రభుదాస్



**మౌలాలి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని రాజీవ్ పార్క్ అభివృద్ధి విషయమై మరమ్మత్తు పనుల దృష్ట్యా అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాజీవ్ పార్క్ లో పాడైనటువంటి జిమ్ పరికరాల స్థానంలో ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, చెట్ల చుట్టు కూడా ఉన్నటువంటి కొమ్మలు తొలగించి శుభ్రం చేయడం జరిగిందని, పూర్తిగా పచ్చదనం కళ్ళకు కనువిందుగా ఉండేలా చర్యలు చేపట్టామని, పార్కును పూర్తిగా అభివృద్ధి చేసి స్థానిక ప్రజలకు అన్ని సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ.లింగారావ్, వర్క్ ఇన్స్పెక్టర్ చారి, స్థానిక నాయకులు చారి, రామకృష్ణ, బాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## శివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాల్యవివాహాలను నివారించాలి




**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఆలయంలో ఈనెల 21 నుంచి మహాశివత బ్రహ్మోత్సవాలు మార్చ్ 6 దాకా ఉత్సవాలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాలలో కళ్యాణం ప్రధానమైనది. శివరాత్రి బ్రహ్మోత్సవాలలో బాల్య వివాహాలు నిర్మూలించాలని ప్రజా ప్రగతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డీఎస్పీ నరసింహమూర్తి చేతుల మీదగా గోడపత్రికలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గురవయ్య యానాది సంఘం అధ్యక్షులు చందమామ కోటయ్య పులి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామంలో అలరించిన కూచిపూడి ప్రదర్శనలు




**ఉప్పల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం సాయంత్రం అభినయ కూచిపూడి కళాక్షేత్రం గురువు పావని శ్రీలత ప్రసాద్ శిష్య బృందంచే కూచిపూడి నాట్య ప్రదర్శన ఆద్యంతం అలరించింది. రంగపూజ, శ్రీ గణపతిమ్, విన్నపాలు, నమశ్శివాయ, జతిస్వరం, ఇదిగో భద్రాద్రి , దశావతర శబ్దం, మొదలైన అంశాలను శ్రీదేవి, అలేఖ్య రెడ్డి, జెస్సికా, కైవల్య, సుదీక్ష, నమ్రత, మహతి,నక్షత్ర, స్నిగ్ధ, సాయి కృతిక, హంసిని, అనేక, హెూషిక, జోషిక, షాలిని, నిశిత మొదలైన వారు ప్రదర్శించారు.

## శ్రీకాళహస్తి స్వామి వారి గ్రామోత్సవం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం నందు భీష్మ ఏకాదశి సందర్భంగా శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్య స్వామి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి గ్రామోత్సవాన్ని కనులు పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ అండ్ సి.ఎస్.ఓ నాగభూషణం యాదవ్,టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ ఆలయ అధికారులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కోరం లక్ష్మి



**ఇల్లందు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఇల్లందు జేకే కాలనీ సిఈఆర్ క్లబ్ నందు పరుశురాం యూత్ ఆధ్వర్యంలో జరిగే జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి కోరం లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని. క్రీడల పట్ల ప్రతి ఒక్కరు ఆసక్తి పెంచుకోవాలన్నారు. ఈ టోర్నమెంట్ లో ఉమ్మడి ఖమ్మం వరంగల్ నల్గొండ జిల్లాల స్థాయి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యదలపల్లి అనసూర్య మడుగు వెంకటలక్ష్మి. పాయం స్వాతి కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి బోళ్ళ సూర్యం పెండాల రాజు జాన్సన్ హరినాథ్ బాబు బొల్లి రాజు శేఖర్ చింటు టోర్నమెంట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పౌల్ట్రీ పితామహుడు శేషయ్య వర్ధంతి వేడుకలు

### పౌల్ట్రీ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పాతూరి వేంకట రావు



**షాద్ నగర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** పౌల్ట్రీ పితామహుడు, పౌల్ట్రీ లెజెండ్ మన్నవ పెద్ద శేషయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా పౌల్ట్రీ రైతులు షాద్ నగర్ చటన్ పల్లి ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు నెలకొల్పిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి వెంకట రావు మాట్లాడుతూ షాద్ నగర్ ప్రాంతం చటాన్ పల్లి గ్రామ శివారులో 1980లో సుమారు 120 ఎకరాలలో 100 కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి అనేక కుటుంబాలలో వెలుగుని నింపిన మహానుభావుడు. తన జీవితాన్నే కోళ్ల రైతుల సంక్షేమం కోసం ఉపయోగించిన మహోన్నత వ్యక్తి అన్నారు. నీతి నిజాయితీలతో, రైతుల సంక్షేమ, పౌల్ట్రీ అభివృద్ధి కోసం నిత్యం పనిచేశారని, ఆయన లక్ష్యం, ఆశయాల కోసం అందరం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు పాతూరి సత్యనారాయణ, వసంత రావు, మలినేని శ్రీను, బంధారుపల్లి నాగేశ్వర రావు, కృష్ణ రావు, కుకుట్ల సత్యనారాయణ, పినపాక ప్రభాకర్ రావు, కోటేశ్వర రావు, వెంకట రావు, పూర్ణ, నువ్వుల నాగేశ్వర్ రావు, కొర్రపాటి శ్రీను, శివమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన



**హబ్సిగూడ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధికారులకు సూచించారు. డివిజన్లోని వెంకటరెడ్డి నగర్ వీధి-8 లో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రోడ్డు పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం డివిజన్లో ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా రోడ్లు, మంచినీటి పైపులైన్లు, డ్రైనేజీ పైపులైన్లు కొత్తగా నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంజయ్ పటేల్, చెల్లోజు ఎల్లాచారి, దారం వెంకట్ గుప్త, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ముడావత్ గోవింద్



**బాలాపూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ కు చెందిన ముడావత్ గోవింద్ ను నియమిస్తూ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి ఉత్తర్వులు జారీచేస్తూ అట్టి నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా నియమించబడిన గోవింద్ మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలకు సమన్వయం చేసుకొంటూ నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించినందుకు, నా నియామకానికి సహకరించిన టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, జిల్లా డీసీసీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ప్రధాన కార్యదర్శి తమలపాకుల హర్షలత, ఇతర నాయకులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో పేదల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, సంక్షేమమే అజెండాగా పనిచేస్తుందని తెలిపారు.

## జడ్పీ పాఠశాలలో స్వయం పాలన దినోత్సవం



**మోత్కూరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** మండలంలోని పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వాళ్ల పాత్రలు పోషించి స్వయం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఎడమ కీర్తి,ఎంఈఓ పరాల శిరీష,ఎంపీడీవో కొమ్మూరి సాయి సిరి,డీఈవో పర్వతగిరి జ్యోత్స్న, కలెక్టర్ జటంగి శ్రావణి, ఎమ్మెల్యే గా ఎలుక శివ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులుగా విద్యార్థులు వారి పాత్రలను నిబద్ధతతో పోషించారు. ఈ స్వయం పరిపాలన కార్యక్రమాన్ని పాఠశాలప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, ఉపాధ్యాయులు ముక్కామల లింగమల్లు,గాదె వెంకటేశ్వర్లు, బండారు మల్లయ్య, వంగూరి యాదయ్య,దర్శనం వెంకన్న, కుర్మేటి యాదయ్య,కనపర్తి కవిత, ధీరావత్ తిరుపతి నాయక్, కృష్ణవేణి నిర్వహించారు.

# మహేశ్వరంలో బిజెపి విస్తృత స్థాయి సమావేశం



**మహేశ్వరం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు యదీష్ ఆధ్వర్యంలో నాగారంలో నిర్వహించిన మండల బిజెపి విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచిన సందర్భంగా నాగారం చౌరస్తాలో నిర్వహించిన బిజెపి విజయోత్సవ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ 27 సంవత్సరాల తర్వాత ఘన విజయం సాధించిందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు కనీస డిపాజిట్ కూడా రాలేదని, ఢిల్లీ ప్రజలు కేజ్రీవాల్ ,రాహుల్ గాంధీ దొంగ హామీలను నమ్మకుండా అవినీతిపరులను ఓడించారని తెలిపారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో భాగస్వాములైన టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని నాడు తెలంగాణ ప్రజలు బొంద పెడితే నేడు అదే కేసులో నిందితులుగా ఉన్న అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వాన్ని ఢిల్లీ ప్రజలు బొంద పెట్టారని అన్నారు. ప్రజలు చాలా చైతన్యవంతులని అవినీతిపరులను ఓడించి నిజాయితీగల భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇస్తున్నారని, నరేంద్ర మోడీ చేసే పనులే చెప్తారని, చెప్పిన పనులను పూర్తి చేస్తారని గుర్తు చేశారు. అదేవిధంగా తెలంగాణలో కూడా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించే విధంగా రాష్ట్ర నాయకత్వం ప్రణాళికలను సిద్ధం చేశారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ కో కన్వీనర్ అనంతయ్య గౌడ్, మాజీ మండల ఎంపీపీ కుండే వెంకటేష్, మాజీ మండల అధ్యక్షులు మాధవచారి, మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, జిల్లా నాయకులు యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ లు శంకర్, కాసుల సురేష్, శైలజ శ్రీనివాస్, బిజెపి సీనియర్ నాయకులు కుండే కుమార్, శ్రీనివాస్ యాదవ్, రఘువీర్, శ్రీశైలం, ప్రభాకర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు బిజెపి బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

### జేకెఓసి పని ప్రదేశాలను..

## సందర్శించిన గుర్తింపు సంఘం నాయకులు

**ఇల్లందు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఇల్లందు ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునీయన్ గుర్తింపు సంఘం ప్రతినిధి బృందం శనివారం జేకెఓసి పనిప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య మాట్లాడుతూ. జేకే ఓసి ప్రారంభం దశ నుండి ఈరోజు వరకు ఉత్పత్తి, రక్షణలో సింగరేణి అగ్రస్థానంలో ఉన్నదని అన్నారు. ఇటీవల ప్రైవేటు దుర్గా కంపెనీ ఓబి టెండర్ ఇవ్వడం జరిగినది. టెండర్ కాల పరిమితి ముగిసిన తర్వాత జెకె ఓసిని ఇల్లందులో గతం 21 ఫీట్ మైన్ బంద్ అయిన తర్వాత కార్మికుల సంఖ్య తగ్గినదని. జెకె ఓసి జిఎం పిఓ మేనేజర్ అధికారులు, కార్మికులు సమిష్టిగా ఛాలెంజ్ గా తీసుకొని ఇట్టి ఓబి బొగ్గుని పాత మిషనరీ అయినా మాన్ పవర్ తక్కువగా ఉన్న గత మూడు సంవత్సరాలుగా సింగరేణిలోనే అధిక శాతం ఉత్పత్తితో యాక్సిడెంట్ లేకుండా జేకే ఓసిని నడపడం జరుగుతుందని అన్నారు. జెకె ఎక్స్టెన్షన్ రాకపోవడం వల్ల సుమారు 600 మంది కార్మికులు, ఇల్లందు ఏరియాను కాపాడుకోవడం జరుగుతుందని. ఎక్స్టెన్షన్ ఓసి వచ్చేంతవరకు ఎన్ని అవాంతరాలు వచ్చిన అధికారులు కార్మికులు సమిష్టి కృషి తోటి ఎన్నో అవార్డులు సాధించిన చరిత్ర ఓసి కి ఉన్నది జే కే ఓసి నీ ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్, ఇల్లందు





ఏరియా కార్మికుల సహకారంతో సేఫ్టీగా ఉన్న బొగ్గు నిలువలను తీసి ఇల్లందు జేకే ఓసి ఎక్స్టెన్షన్ వచ్చేవరకు యాజమాన్యం చొరవ తీసుకొని ఓసిని నడిపించాలని వారు కోరారు, సింగరేణిలో గుర్తింపు సంఘం ఉన్న ఏఐటీయూసీగా జే కే ఓ సి విస్తరణ వచ్చేవరకు కార్మికులకు అండగా ఉంటామని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి కార్మికులకు న్యాయం జరిగే వరకూ పోరాడుదాం అని వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలోజేకెఓసి బ్లాస్టింగ్ ఇంచార్జి కీషన్ నాయక్, బ్రాంచ్ ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, ఫిట్ కార్యదర్శి సంజీవచారి తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శన

**అంబర్ పేట, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** అంబర్ పేట బాపూనగర్ లోని ప్రగతి విద్యానికేతన్ హైస్కూల్లో 'ప్రగతి ప్రతిభోత్సవ్ సీజన్స్-2' పేరుతో శనివారం విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. పాఠశాలలో చదువుతున్న ఒకటో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులు తమ మేధోసంపత్తిని ఉపయోగించి రూపొందించిన ఎగ్జిబిట్లు (నమూనాలు) అబ్బురపరిచాయి. సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రీషన్, కాలుష్య నివారణ, వ్యాయామం, యోగా, భాషా ప్రాధాన్యం, రవాణా వ్యవస్థ, జీవవైవిధ్యం వంటి అంశాలలో విద్యార్థులు 400 ఎగ్జిబిట్లను రూపొందించారు. ఒకరికొకరు తీసిపోని విధంగా తమకు కేటాయించిన ఆంశాలలో తయారు చేసిన నమూనాలు ప్రతి ఒక్కరిని ఆలోచింపజేశాయి. ఈ ప్రతిభోత్సవాన్ని తెలంగాణ గుర్తింపు పొందిన పాఠశాలల యాజమాన్యల సంఘం(ట్రస్మా) రాష్ట్ర అధ్యక్షుడు, ప్రగతి విద్యానికేతన్ చైర్మన్ సాధుల మధుసూధన్ సరస్వతి మాత వద్ద పూజా, జ్యోతి ప్రజ్వలన గావించి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా మధుసూధన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగివున్న పలు రకాల నైపుణ్యాలను బయటకు తీసేందుకు ఈ ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వివిధ అంశాలలో మొత్తం 400 ల ఎగ్జిబిట్లు రూపొందించడం జరిగిందని చెప్పారు. 800 మంది విద్యార్థులు పాల్గొన్నారని, విద్యార్థుల తల్లిదండ్రులు కూడా ప్రదర్శనలను తిలకిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్లలో




ఉత్తమమైనవి ఎంపిక చేసి వాటిని తయారు చేసిన విద్యార్థులకు బహుమతులను కూడా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎస్. ధనలక్ష్మి. ప్రిన్సిపాల్ పి.సుధాకర్, అడ్మిన్ ఆఫీసర్ సత్యనారాయణ, టీచర్లు అనిష్ ఫాతిమా, గీత, తస్లీమ్, జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## డిబిఎఫ్ డివిజన్ అధ్యక్షులుగా ఇసంపల్లి కిరణ్

**హసన్పర్తి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** శనివారం హసన్పర్తి మండలం 65 వ డివిజన్ పరిధిలో డిబిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంకు ముఖ్య అథిదిగా విచ్చేసిన డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఇసంపల్లి కిరణ్ బాబా సాహెబ్ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ,భారత రాజ్యాంగ పరిరక్షణకు పనిచేస్తూ మహానీయుల ఆలోచనలను గ్రామ గ్రామాన తీసుక వెళుతున్నందున 65 వ డివిజన్ డిబిఎఫ్ అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగిందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ ఫలాలు అర్హులైన పేదలకు అందేవిధంగా పనిచేయాలని డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కోరారు. ఈ సందర్భంగా ఇసంపల్లి కిరణ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పగించినందుకు, మహానీయులైన ఈ దేశ మూలవాసుల అలోచనలను ముందుకు తీసుకెళ్తానన్నారు. డిబిఎఫ్ నాయకత్వానికి ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, నాయకులు పాల్సన్ రాజ్, యంకే,సుందర్, రాజు, ప్రశాంత్, సంతోష్,



కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల్లో బిజెపి విజయం ఖాయం

### కార్పొరేటర్ కక్కిరేణి చేతన

**హబ్సిగూడం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అఖండ విజయం సాధించిన సందర్భంగా హబ్సిగూడ డివిజన్లో అంబరాన్ని అంటిన సంబరాలు హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ అధ్వర్యంలో డివిజన్లోని రామంతపూర్ ప్రధాన రహదారిలో ఢిల్లీలో భారీ విజయం సాధించిన సందర్భంగా మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో డబల్ ఇంజిన్ సర్కార్ తో అభివృద్ధి మరింత వేగం పుంజుకుంటుందని భారతదేశం అంతా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజయ్ పటేల్, బండి పద్మ, చెల్లోజు ఎల్లాచారి, పెంటవల్లి వెంకన్న,సోమ శ్రీనివాస్,



పడతియ నాయక్, ఇరుపాటి లక్ష్మణ్, హరిబాబు, పుల్లారి అశోక్, సాదినేని గీత, కొండేరు స్రవంతి, బిల్లకంటి సోమరాజు తదితరులు పాల్గొన్నారు.



గోల్నాక లక్ష్మీ నగర్ నల్లపోచమ్మ దేవాలయం 11వ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న బాగ్ అంబర్ పేట్ కార్పొరేటర్ పద్మ దంపతులు.

*-అంబర్ పేట, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):*

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సాయం



**మోత్కూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** తల్లిని కోల్పోయిన స్నేహితునికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. మోత్కూర్ మండలం ముశిపట్ల గ్రామానికి చెందిన బాసోజు ఉపేంద్రాచారి తల్లి భాగ్యమ్మ ఇటీవల మృతి చెందగా 7వ తరగతి బ్యాచ్ స్నేహితులు రూ.20 వేల ఆర్థిక సాయాన్ని శనివారం స్నేహితునికి అందజేశారు. ఈ సందర్భంగా భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంతానం తెలిపారు.ఈ కార్యక్రమంలో కొల్లు చిన్న రమేష్,పైళ్ల నరేందర్ రెడ్డి,బిల్లకంటి శివశంకర్,చేబెల్లి నాగన్న పాల్గొన్నారు.

## మోత్కూరులో బిజెపి విజయోత్సవ సంబరాలు



**మోత్కూరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో శనివారం మోత్కూర్ బిజెపి పట్టణ శాఖ అధ్యక్షురాలు చాడ మంజుల ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా లో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వ పథకాలకు ఢిల్లీ ప్రజలు ఆకర్షితులై బిజెపికి పట్టం కట్టారన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా కాషాయ జండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ మండల అధ్యక్షులు దీటి సందీప్, నాయకులు సజ్జన మనోహర్, చేకూరి మల్లేష్, జినుకల దశరథ, కొనతం శ్రీకాంత్ రెడ్డి, అన్నెపు సత్యనారాయణ, మహిళా మోర్చా నాయకులు ఏషాబోయిన రమణ, బొడిగ మంజుల తదితరులు పాల్గొన్నారు.


## మహాకుంభ మేళాకు నంద్యాల నుండి ప్రత్యేక రైళ్లు

### నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**నంద్యాల, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** మహా కుంభమేళాకు వెళ్ళే నంద్యాల జిల్లా భక్తులకు రైల్వే శాఖ శుభవార్త చెప్పిందని, నంద్యాల జిల్లా లోని డోన్, కర్నూలు రైల్వే స్టేషన్ మీదుగా మహా కుంభ మేళా కోసం వెళ్ళే భక్తులకు స్పెషల్ రైలు సౌకర్యం దక్షిణ మధ్య రైల్వే కల్పించిందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. శనివారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ట్రెయిన్ నెంబర్ 07117/07118 తిరుపతి - దానపూర్ - తిరుపతి రైలు నంద్యాల జిల్లా లోని డోన్ జంక్షన్ రైల్వే స్టేషన్ నుండి 15వ తేదీ శనివారం 6:30 కు బయలుదేరి ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్ కి 16వ తేదీ ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు చేరుకుంటుందని, తదనంతరం మళ్ళ, తిరుగుప్రయానంలో 17వ తేదీ సోమవారం రాత్రి 8:30 గంటలకు ప్రయాగరాజ్ లో బయలు దేరి డోన్ జంక్షన్ కి 19వ తేదీ బుధవారం ఉదయం 5:45 గంటలకు చేరుకుంటుందని, ఈ రైలు కర్నూలు,కాచిగూడ,నాగపూర్ మార్గంలో ప్రయాగరాజ్ కు వెళ్తుందని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు. ఇదే రైలు కర్నూలు మీదుగా వెళ్తుందని కాబట్టి నంద్యాల వాసులు కర్నూలు నుంచి కూడా ప్రయాణం చెయ్యవచ్చుననీ ఆమె తెలిపారు. నంద్యాల జిల్లా నుంచి మహాకుంభ మేళాకు వెళ్లే భక్తులు ఈ రైలును ఉపయోగించు కోవాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**విశాఖపట్నం, ఫిబ్రవరి 7 (నిఘా న్యూస్):** విశాఖలోని దొండపర్తి లోని శ్రీ ఎరుకుమాంబ అమ్మవారి దేవస్థానంలో శనివారం భీష్మ ఏకాదశి పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జివి రమాబాయి శనివారం అమ్మవారికి అభిషేకాలు నారికేల అభిషేకాలు విశేష పూజలు నిర్వహించి భీష్మ ఏకాదశి వేడుకలను జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. భక్తులు పెద్ద సంఖ్యలో దేవస్థానమును సందర్శించి శ్రీ ఎరుకుమాంబ అమ్మవారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# మేడ్చల్ లో బీజేపీ సంబరాలు

మేడ్చల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ఢిల్లీ ని కైవసం చేసుకున్నందుకు మేడ్చల్ బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వాహంచారు. డిల్లి పీఠం భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకున్నందుకు మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షురాలు జల్లి శైలజ ఆధ్వర్యంలో నాయకులు టపాసులు కాల్చి మిఠాయిలు పంచి సంబురాలు చేశారు. ఈ సందర్భంగా జల్లి శైలజ మాట్లాడుతూ ఆప్ లిక్కర్ మాఫియా, కాంగ్రెస్ రౌడీల రాజకీయానికి చరమగీతం పాడి ఆమ్ ఆద్మీ,కాంగ్రెస్ ను తిరస్కరించి బిజెపికి అధికారం ఇచ్చినందుకు డిల్లి ప్రజలకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డీ.వీ.కిషన్ రావు,మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,మేడ్చల్ మండల బిజెపి అధ్యక్షులు శ్రీశైలం యాదవ్,మేడ్చల్ మున్సిపాలిటీ బీజెవైఎం అధ్యక్షులు కానుకంటి వంశీ విజయ్ వంజరి,లవంగ శ్రీకాంత్,జకట ప్రేమ్ దాస్,రాగం అర్జున్,బొజ్జ వంశీ రెడ్డి,బొజ్జ రాఘవ రెడ్డి, సాకారబోయిన వెంకటేష్, మామిల్ల నర్సింగ్ రావు, ధాత్రిక లక్ష్మణ్ వంజరి,మైసరి రాజు వంజరి,దగ్గు రాజు, డీ.సాయి,



కానుకంటి వెంకటేష్ వంజరి, సదామని నరేందర్, కిస్తాపూర్ అర్జున్,జకట బాబు దాస్,గౌలికర్ మహేష్ మహేష్,మహిళా నాయకురాలు మల్లాది హేమలత రెడ్డి,పుష్ప ,తోట అనిత, పోతు హరి బాబూ రెడ్డి,నర్సింగ్,గోపు నాగరాజు, దోసడి రామచంద్ర రెడ్డి,విజయ్,పురుషోత్తం పాల్గొన్నారు.

# పత్తిపాక విద్యార్థులకు దుస్తువల పంపిణీ

వరంగల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లాలోని పత్తిపాక పాఠశాల విద్యార్థులకు నగదు బహుమతి బహుకరణ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖలో జాయింట్ కమిషనర్ గా పనిచేసిన చిట్టి రెడ్డి శ్యామసుందర్ రెడ్డి జ్ఞాపకార్థం పత్తిపాక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ వివిధ రకాల టీ షర్ట్స్, షార్ట్స్ పదో తరగతి పూర్వ విద్యార్థులకు ఎనిమిది వేల రూపాయల నగదు బహుమతిని ప్రధానం చేశారు. విద్యాశాఖలో చాలా కాలం పని చేసి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల స్థితిగతులను స్వయంగా అధ్యయనం చేసిన స్వర్గీయ శ్యాంసుందర్ రెడ్డి వారి ఆశయాలకు కొనసాగింపుగా వారి సతీమణి భాగ్యలక్ష్మి కుమారులు చరిత్ర రెడ్డి, కుమార్తె సీమా రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు చేయూత నందిస్తున్నారు. సుమారుగా 30 వేల రూపాయలు వారి స్వగ్రామమైన పత్తిపాక పాఠశాల పిల్లలకు అందిస్తూ, ప్రతి సంవత్సరము ఈ కార్యక్రమమును పాఠశాల స్థాయిలో నిర్వహించారు. శ్యాంసుందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డాక్టర్ చిట్టి రెడ్డి వెంకట్ రెడ్డి మాజీ గ్రామ సర్పంచ్ రాజి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖలో ఉన్నత స్థాయిలో నిలిచిన శ్యామసుందర్ రెడ్డి



సేవలను కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధవి కుటుంబ సభ్యుల ఔన్నత్యం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రగతికి ఎంతో దోహదం చేస్తుంది అన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు శ్యాంసుందర్ రెడ్డి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిత విజయ సోంబాబు వ్యాయామ ఉపాధ్యాయుడు బొలిశెట్టి కమలాకర్ విజయ్ రఘు కిరణ్మయి పాల్గొని గ్రామ ప్రజల ఉదారత్వాన్ని అభినందించారు.

# డంపు యార్డుకు వ్యతిరేఖంగా ఉద్యమం





- మద్దతు తెలిపిన నవభారత్ నిర్మాణ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్
- యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్
- అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రెటరీ కరుణాకర్

పటాన్‌చెరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): గుమ్మడిదల మండల పరిధి నల్లవల్లి గ్రామం ప్యారా నగర్ లో ఏర్పాటు చేయదలచిన డంపుయార్డు కు వ్యతిరేఖంగా గ్రామస్తులు చేస్తున్న పోరాటానికి నవభారత్ నిర్మాన్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు మెట్టుశ్రీధర్ మద్దతు తెలిపారు. జిహెచ్ఎంసి పరిధిలోని చెత్తను ఇక్కడ తరలించి తమ పచ్చటి పొలాలను పాడు చేసే నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరడం జరిగింది మెట్టుశ్రీధర్ మాట్లాడుతూ ఇప్పటికే పటాన్ చెరు నియోజక వర్గం కాలుష్యకంపెనీలతో సతమతమవుతుందని అనేక గ్రామాలలో మైనింగ్ పేరుతో కొండలను తవ్వి పర్యావరణానికి తీవ్ర నష్టం చేస్తున్నారని ఇది చాలదన్నట్లు కొత్తగా డంపు యార్డు ఏర్పాటు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం జి.హెచ్.ఎం.సి కి ఎటువంటు సంబధం లేని ప్రాంతంలో ఆ చెత్తను డంపు చేయడం సరికాదని మెట్టు శ్రీధర్ ఆవేదన వ్యక్తం చేశారు. అడవి మధ్యలో ఆ ప్రాంతం ఉండటం వల్ల ఈ డంపు యార్డు నిర్మాణం ప్రజలకే కాదు వన్య ప్రాణులకు పర్యావరణానికి నష్టం కలిగించే అవకాశం ఉందని వారు అభిప్రాయపడటం జరిగింది. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల రాష్ట్ర కార్యదర్శి చెన్నంశెట్టి ఉదయ్ కుమార్ అంబేద్కర్ యువజన సంఘం జనరల్ సెక్రెటరీ కరుణాకర్ రౌతు నరేష్ నవీన్ సాగర్ అంజి గౌడ్ ఉదయ్ సాగర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ కు జై కొట్టిన ఢిల్లీ ప్రజలు


- అప్ పార్టీని చీపురుతో సహా ఉడ్చేసిన ఢిల్లీ ఓటర్లు బీజేపీ జిల్లా
- అధ్యక్షులు గంట రవికుమార్




వరంగల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం వరంగల్ చౌరస్తాలో శనివారం ఢిల్లీ ఫలితలలో బీజేపీ పార్టీ అత్యధిక స్థానాలలో ముందజలో వుండి ఢిల్లీ పీఠం కైవసం చేసుకొన్న సందర్భంగా జిల్లా బిజెపి శ్రేణులు స్థానిక ప్రజలకు మిఠాయిలు పంచుతూ, బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాదాపు 27ఏళ్ళ తర్వాత ప్రజలు ఢిల్లీ పీఠానికి పట్టం కట్టారని, ఢిల్లీ ప్రజలు చీపిరితో ఆమ్ ఆద్మీ పార్టీని ఊడ్చేశారని వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ప్రజాస్వామ్య బద్ధమైన పాలన ఢిల్లీ ప్రజలు కోరుకున్నారని, అవినీతి, కుంభకోణాలు, జైలు పార్టీలు మాకు వద్దని ఢిల్లీ ఓటర్లు భావించారన్నారు. ఢిల్లీలో కాషాయ జెండా ఎగురుతుందని ముందు నుంచి ఊహించిందేనని, మేధావి వర్గం అంతా బీజేపీకి ఓటు వేశారని తెలిపారు. రానున్న రోజుల్లో తెలంగాణలో కూడా అధికారంలోకి వస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో విజయం సాధిస్తుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మేధావి వర్గం, ఉద్యోగ ఉపాధ్యాయులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. శాసనసభలో మీ సమస్యల గురించి ప్రశ్నించేది బీజేపీ ఒక్కటే అని గంట రవికుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

# గీతంలో ఉత్కంఠ భరితంగా సాగిన ఆటో ఎక్స్ పో

- తరలి వచ్చిన అత్యాధునిక దేశ- విదేశీ కార్లు
- అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలు





పటాన్ చెరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో, ప్రమాణ 2025 రెండవ రోజైన శనివారం ఎలక్ట్రిఫైయింగ్ ఆటో ఎక్స్ పో- ఆటోమేనియాతో ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో నగర నలు మూలల నుంచి తరలి వచ్చిన ఆటోమొబైల్ ఔత్సాహికులతో పాటు విద్యార్థులనూ ఆకర్షించింది. ఆటోమెటివ్ పరిశ్రమలో అత్యాధునిక ఆవిష్కరణలను చూడటానికి ఆసక్తిగా ఉంది. ఈ ఆటో ఎక్స్ పోకి, సెంట్రల్ రిజర్వు పోలీసు దళం (సీఆర్ పీఎఫ్) వారు ప్రదర్శించిన అత్యాధునిక సాయుధ వాహనం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ భారీ వాహనం పేలుళ్లు, ల్యాండ్ మైన్ల నుంచి కాపాడుకోగలిగే విధంగా రూపొందించారు. వజ్ర, మినీ వజ్ర వాహనాలతో కూడిన మాక్ డ్రిల్ ప్రేక్షకులను మరింత ఆకర్షించింది. ఈ ఆటో ఎక్స్ పోను మింది. ప్రమాణ - 2025 సాంకేతిక, సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులను ఉర్రూత లూగించింది. టెక్ అవగాహన ఉన్న విద్యార్థులు హ్యాకథాన్లు, సాఫ్ట్ వేర్- హార్డ్ వేర్ ప్రాజెక్టు ఎక్స్ పోలలో పాల్గొనగా, సాంస్కృతిక ఔత్సాహికులు ఆకట్టుకునే మాటలు, పొట్టి చిత్రాల పోటీలు, శాస్త్ర ప్రదర్శనలు, ఫ్రీస్టైల్ రాప్ బాటిల్స్, డీజే పోటీలలో పాల్గొన్నారు. ఇవే కాక, విద్యార్థులు ఉత్సాహంగా ఎదురు చూస్తున్న బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, మిస్టర్ అండ్ మిసె ప్రమాణ పోటీలలో విరివిగా పాల్గొన్నారు. సినిమాటిక్ మేకప్, స్ప్రే పెయింట్ ఆర్ట్, స్లిమ్ మేకింగ్, ఎమర్జెన్సీ ఇంపాక్ట్ వంటి వాటిలో శిక్షణ కోసం ఈ సందర్భంగా పలు ఆకర్షణీయమైన కార్యశాలలు నిర్వహించారు. ప్రమాణ రెండో రోజు, అత్యుత్తమ క్షణాలలో ఒకటిగా నిలిచిన 9టీన్, వర్ణం బ్యాండ్ ల హై-ఎనర్జీ ప్రదర్శన విద్యార్థుల ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఇక ఆత్మవిశ్వాసం, గాంభీర్యం, ఆకర్షణలను ప్రదర్శించే అద్భుతమైన ర్యాంప్ వాక్, వేదిక అంటే సహజంగా ఉండే భయాన్ని పోగొట్టడంలో తోడ్పడడమే గాక, ఉత్సాహభరితమైన జనసమూహం ముందు విద్యార్థులలో అంతర్లీనంగా ఉన్న ప్రతిభను ప్రదర్శించేలా ప్రోత్సహించింది. ఈ వేడుకలు మూడో రోజైన ఆదివారం నిర్వహించే ప్రపంచ ప్రసిద్ధ జూలియా బ్లిస్, పీఆర్ వో బ్రదర్స్ యొక్క అద్భుతమైన ఈడీఎం-డీజే నైట్ తో ముగియనుంది.

## డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపండి

### కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్



అంబర్ పేట, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): అంబర్ పేట్ డివిజన్ ఆకాష్ నగర్-ఎంసిహెచ్ కాలనీ మార్గంలో గత కొన్ని ఏళ్లుగా డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్య తీవ్రంగా ఉందని, సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కార్పొరేటర్ ఆ ప్రాంతంలో పర్యటించి మురుగు సమస్యను పరిశీలించారు. అలాగే రహత్ నగర్ కు వెళ్లే రహదారిలో రోడ్డుపైన మట్టి కుప్పలు, చెత్తాచెదారం ఉండడంతో సంబంధిత సిబ్బందితో మాట్లాడి వెంటనే మట్టికుప్పలని తొలగించాలని, పారిశుధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఏఈ మల్లికార్జున్, సిబ్బంది,స్థానిక బస్తీ ప్రజలు మహమ్మద్ సమీర్, మహమ్మద్ మున్నా, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధికార ప్రతినిధి మహేష్ ముదిరాజ్,సంతోష్ చారి తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న ఫోన్లు రికవరీ

### బాధితులకు అందజేసిన పోలీసు బృందం



తూప్రాన్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): తూప్రాన్ పట్టణంలోని పరిసర ప్రాంతాల్లో పోగొట్టుకున్న ఐదు సెల్ ఫోన్ లను సీఈఐఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి రికవరీ చేసిన పోలీసు బృందం. సెల్ఫోన్ పోగొట్టుకున్న బాధితులకు తూప్రాన్ సిఐ రంగకృష్ణ ఆధ్వర్యంలో అందించడం జరిగింది. ఫోన్ల రికవరీలో చాకచక్యంగా ప్రతిభ ప్రదర్శించిన దుర్గేష్, రాజు, కృష్ణలను సిఐ రంగాకృష్ణ ప్రశంసించారు. ఇందులో ఎస్ఐ. శివానందంతో పాటు పోలీస్ సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## ఉమ్మడి తూప్రాన్ మండలాల్లో బిజెపి శ్రేణుల సంబరాలు





తూప్రాన్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కాళ్ళకల్ లో, దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీకి అత్యదిక సీట్లు రావడంతో భానసంచా పేలుస్తూ, మిఠాయిలు పంచుతూ సంబరాలు జరుపుకున్న భారతీయ జనతా పార్టీ నాయకులు. తెలంగాణ రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు మాజీ సర్పంచ్ నత్తి మల్లేష్ వీరితోపాటు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. తూప్రాన్ మున్సిపల్ నేషనల్ హైవేలో ఢిల్లీలో బిజెపి పార్టీ మెజారిటీ సీట్లు సాధించిన నేపథ్యంలో భారీ ర్యాలీగా వెళుతూ నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలు చేసుకుంటూ సంబరాలు జరుపుకున్న బిజెపి నాయకులు కార్యకర్తలు.

## ఆవే మరియా పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం



హబ్సిగూడ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ఆవే మరియా పాఠశాలలో ఉపాధ్యాయ తల్లిదండ్రుల ఆత్మీయ సమ్మేళనం శనివారం జరిగింది. ఈ సమ్మేళనంలో విద్యార్థులకు తల్లిదండ్రులకు మరింత ప్రయోజనం చేకూర్చేందుకు పాఠశాల యాజమాన్యం విజయ డయాగ్నొస్టిక్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంను, పౌలిన్ పుస్తక ప్రదర్శనశాలను నిర్వహించింది. ఈ వైద్య శిబిరంలో భాగంగా కంటి, దంత, బిఎంఐ,బిఎండి పరీక్షలు నిర్వహించారు. పౌలిన్ పుస్తక ప్రదర్శనశాలలో భాగంగా ఒక పుస్తకం విలువ ఆ పుస్తకం ధరపై ఆధారపడదు. ఆ పుస్తకం మనకు అందించే ఆలోచనపై ఆధారపడి ఉంటుందని మహాత్మా గాంధీ చెప్పిన సూక్తిని ఆధారం చేసుకుని పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు మంచి ఆలోచనలు- వ్యక్తిత్వ వికాసమును పెంపొందించుటకు ఈ పుస్తక ప్రదర్శనను ప్రాథమిక స్థాయి నుంచి ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థుల వరకు తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు అవసరమైన పుస్తకాలు అనగానైతిక కథలు, సాధారణ జ్ఞానం, స్వీయ అభివృద్ధి, మహనీయుల జీవిత చరిత్రలు,విభిన్న అంశాలపై విస్తృత శ్రేణి పుస్తకాలను అందుబాటులో ఉంచారు.తల్లిదండ్రులు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి ఎంతగానో కృషి చేస్తున్నటువంటి ప్రధానోపాధ్యాయులు కూరపాటి జయ ప్రతాప్ చౌదరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని,విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యం

### అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ లక్ష్యమని అత్తాపూర్ డివిజన్ కార్పొరేటర్ సంగీత అన్నారు. శనివారం అత్తాపూర్ డివిజన్ పరిధి ఖయమ్ నగర్ లో,20 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు అభివృద్ధి పనులు బస్తీ వాసులతో కలసి కార్పొరేటర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎలాంటి నాణ్యత లోపం లేకుండా పనులను పూర్తి చేయాలనీ అధికారులు కాంట్రాక్టర్ కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సులిగే వెంకటేష్ వెంకట్ రెడ్డి విజయ్ స్వామి ఎం.శ్రీనివాస్ బస్తీ వాసులు పాల్గొన్నారు.

## ఉప్పర్ పల్లిలో బిజెపి సంబరాలు

### 26 ఏండ్ల తరువాత ఢిల్లీ పీఠం బీజేపీ కైవసం




రాజేంద్రనగర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): 26 ఏళ్ల తర్వాత అసెంబ్లీ ఎన్నికల్లో ఢిల్లీ పీఠాన్ని బిజెపి పార్టీ కైవసం చేస్తుందని యువమోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి మక్తల్ ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి అన్నారు. ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించిన సందర్భంగా రాజేంద్రనగర్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి బండారి బాలకృష్ణ ఆధ్వర్యంలో ఉప్పర్ పల్లి చౌరస్తాలో విజయోత్సవ సంబరాలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువమోర్చా రాష్ట్ర మాజీ కార్యదర్శి మక్తల్ ఇంచార్జ్ బొక్క బాల్ రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..26 సంవత్సరాల తర్వాత ఢిల్లీ పీఠాన్ని దక్కించుకున్న బీజేపీ పార్టీకి శుభాకాంక్షలు తెలిపారు. ఢిల్లీ ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వంపై నమ్మకంతో క్రేజీవాల్ చేసిన అవినీతి పాలనకు స్వస్తి పలికారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు డి.సత్యనారాయణ ముదిరాజ్ జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షులు గోనె శ్రీకాంత్ రెడ్డి సీనియర్ నాయకులు విఠల్ ఓబిసి మోర్చా డివిజన్ అధ్యక్షులు మల్లేష్ చారి ఎస్టీ మోర్చా డివిజన్ అధ్యక్షులు ప్రకాష్ నాయక్ పవన్ స్వప్న రెడ్డి వెంకటేష్ హర్షిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జై భీమ్ సేన క్యాలెండర్ ఆవిష్కరణ



వలిగొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి జై భీమ్ సేన కమిటీ ఆధ్వర్యంలో జై భీమ్ సేన నూతన క్యాలెండర్ స్థానిక మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మరియు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన అధ్యక్షులు వల్లమల్ల రత్నయ్య గౌరవ అధ్యక్షులు సంగిశెట్టి సుందరయ్య ఉపాధ్యక్షులు కట్ట సురేష్ ఆర్గనైజర్ కార్యదర్శి నీలం తుఫాను నరేందర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పెరమండ్ల యాదగిరి మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, బుంగ శేఖర్, మాల మహానాడు జిల్లా నాయకులు రావుల సుధాకర్ రాజు బల్లెపు కృష్ణస్వామి తదితరులు పాల్గొన్నారు.

## గంగపుత్ర కులస్తుల ఆత్మీయ సమ్మేళనం



హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): భీష్మ ఏకాదశి సంధర్భంగా గంగపుత్ర కులస్తుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని శనివారం నాగోల్ లోని మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో గంగపుత్ర చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు మంగిలిపల్లి శంకర్ గంగపుత్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హాజరైన వారందరూ కలిసి విష్ణు సహస్రనామ స్తోత్రముల పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ చైర్మన్ పూస సత్యనారాయణ గంగపుత్ర, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నర్సింగ్ గంగపుత్ర, ఉపాధ్యక్షులు పూస శ్రీనివాస్ గంగపుత్ర, రాచకట్ల దీపక్ గంగపుత్ర, కుంట ప్రవీణ్, మేజిక్ ఆనంద్, తుమ్మురు కేశవ్, కాముని రాజశేఖర్, పూస శ్రీనివాస్, రాచాకల్ల దీపక్, రచ్చ ఎల్లయ్య, పూస రవి, గువ్వల శ్రీకాంత్, పారుపల్లి సంతోష్, తుమ్మూరు కేశవ్, పూస నర్సింహ, మంగిలిపల్లి రాజు, అక్కం మల్లేష్, గడ్డం నర్సింహా, దొంత ఆనందం, సతీష్ గంగపుత్ర కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమకారులకు పాల్గొన్నారు.

# మోత్కూరులో నేడు ఎమ్మెల్యే పర్యటన



మోత్కూరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఆర్య వైశ్య భవన్ లో ఆదివారం జరిగే బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణ బిల్లు ను రాష్ట్ర ప్రభుత్వము ఆమోదం తెలిపిన సందర్భంలో మీడియా సమావేశంలో పాల్గొని,కాంగ్రెస్ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొననున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు.

# వలిగొండలో బిజెపి సంబరాలు



వలిగొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ పైన భారతీయ జనతా పార్టీ భారీ విజయం సాధించిన సందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బొల్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి గణంగా విజయోత్సవ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు బంధారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, రాచకొండ కృష్ణ,కనతల అశోక్ రెడ్డి, మైసోళ్ల నర్సింహా,బచ్చు శ్రీనివాస్,మైసోళ్ల మత్సగిరి, దయ్యాల వెంకన్న, మందుల నాగరాజు,ఎదురుగట్ల వెంకటేశం, బుంగమట్ల మహేష్, మందాడి రంజిత్ రెడ్డి,మైసోళ్ల చిన్న మత్స్యగిరి, కుంభం మహేష్, అమనగంటి శివ,కీర్తి వెంకటేశం, బుంగమట్ల పెద్ద మహేష్,సోమా శ్రవణ్,రాస శ్రీశైలం, తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి కార్యకర్తకు నేతల సాయం



వలిగొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ మాజీ బూత్ కమిటీ అధ్యక్షుడు పాలకూర్ల ఆనంద్ ఇటీవలి మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పీవీ శ్యాం సుందర్ రావు, మరణించిన కార్యకర్త కుటుంబ సభ్యులకు శనివారం బీజేపీ రాష్ట్ర నాయకులు పి ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పివి శ్యామ్ సుందర్ రావు సహకారంతో వారి కుటుంబానికి 10 వేల రూపాయలు ఆర్థిక సహాయంను బీజేపీ మండల అధ్యక్షుడు బోళ్ళ సుదర్శన్ అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రాచకొండ క్రిష్ణ, బూత్ కమిటీ అద్యక్షులు పోలేబొయిన శేఖర్,యాస అయిల్ రెడ్డి, రుద్రపెల్లి మచ్చగిరి,లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అశ్వారావు పేటలో బీజేపీ సంబరాలు



అశ్వారావుపేట, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ భారీ మెజారిటీతో గెలవడం ఆనందకరమని అశ్వారావుపేట బీజేపీ మండల అధ్యక్షుడు బండారు చందు తెలిపారు. మండల కేంద్రంలో కార్యకర్తలు ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని, బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత్ మతాకు జై అంటూ నినాదాలు చేసారు. తెలంగాణలో రాబోయే స్థానిక ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని కోరారు.



సంగారెడ్డి జిల్లా నిజాంపేట్ మండలంలోని బిజెపి శ్రేణులు ఢిల్లీలో బీజేపీ గెలుపొందిన సందర్భంగా నిజాంపేట్ గ్రామ బీజేపీ కార్యకర్తలు నిజాంపేట్ బస్టాప్ కూడలిలో టపకాయలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

–నిజాంపేట్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):

# రాష్ట్ర అభివృద్ధి సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్



డోర్నకల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ప్రజా పాలన సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని డోర్నకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డిఎస్ జగదీష్ అన్నారు. శనివారం మండలంలోని ములకలపల్లి గ్రామంలో మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కుల గణన నిర్వహించి బడుగు బలహీన వర్గాల జనాభా ప్రతిపాదన నిర్వహించిన మహనీయుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో ఏ ఒక్కరికి కొత్త రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామ సభల ద్వారా నిరుపేద లబ్ధిదారులను గుర్తించి ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని రేషన్ కార్డులు లేని ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు కల్పించడం జరిగిందని గృహజ్యోతి కింద 500 రూపాయలకే గ్యాస్ ఉచిత విద్యుత్ నిరుపేద భూమిలేని వారికి 12 వేల రూపాయలు అందించడం జరుగుతుందని, మహిళల అభ్యుదయం కోసం ఉచిత బస్సు ప్రయాణం రైతు సంక్షేమం కోసం రైతు భరోసా 12 వేలు భరోసా అందించిన కాంగ్రెస్ పార్టీని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ ఎంపీటీసీ, జడ్పిటిసి లను గెలిపించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత బడుగు బలహీన వర్గాల నాయకుడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ గెలిచిన మూడు నెలల్లో ప్రతి గ్రామానికి విద్యుత్ సోలార్ లైట్లు, పది లక్షల రూపాయలతో సిసి రోడ్లు వేయించిన మహా నాయకుడు ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ అని జగదీష్ అన్నారు.

# మహిళలు వ్యాపారవేత్తలుగా ఎదగాలి





## టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి

చంద్రగిరి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం లోని కె.వడ్డేపల్లి,అచ్చమ్మ అగ్రహారం, కావలివారిపల్లి పంచాయతీలలో శనివారం మహిళలతో ముఖాముఖి కార్యక్రమం టిడిపి నేత పులివర్తి సుధా రెడ్డి నిర్వహించారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి పాకాల జడ్పిటిసి నంగా పద్మజ హాజరైనారు. కార్యక్రమంలో టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,ఎంపీటీసీ రాజ్యలక్ష్మి,శశి కళ,వరలక్ష్మి పాల్గొన్నారు. మహిళలతో ముఖాముఖి కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డికి మహిళలు హారతులు పట్టి,తిలకం పెట్టి ఘన స్వాగతం మహిళలు పలికారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి టిడిపి మహిళా నేత పులివర్తి సుధారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు నెలల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించినారు. పాకాల మండలంలో జరిగిన, జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించారు. అనంతరం పంచాయతీల లోని సమస్యలను మహిళలను అడిగి తెలుసుకొన్నారు. యుద్ధ ప్రాతిపదికన పరిష్కారమయ్యే సమస్యలను ఎమ్మెల్యే పులివర్తి నానికి, అధికారులు దృష్టికి తీసుకెళ్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. మహిళలు, చదువుకున్న ప్రతి ఒక్కరూ వ్యాపారవేత్తగా ఎదగాలని పేర్కొన్నారు. పాకాల మండలంలో మహిళల కోసం గార్మెంట్ పరిశ్రమము ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ప్రతి మహిళ ఆర్థికంగా అభివృద్ధి చెంది, కుటుంబానికి ఆసరాగా నిలవాలని అన్నారు. చదువుకున్న యువతకు ఉచిత శిక్షణ ఇచ్చి, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానికులు పాల్గొన్నారు.

# పల్లవి పాఠశాలలో పాద పూజ కార్యక్రమం



బోడుప్పల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): మాతృ దేవోభవ, పితృ దేవోభవ, ఆచార్య దేవోభవ అనగా తల్లి ,తండ్రి, ఆచార్యుడు వీరు మన భువిలోని దేవుళ్ళు కాబట్టి వారిని గౌరవించడం మన కర్తవ్యం. తల్లిదండ్రులను, పెద్దలను గౌరవిస్తూ అందరికి ఆదర్శంగా నిలిచి నైతిక విలువలను పెంపొందించుకోవటం వలన చక్కటి ప్రవర్తన అలవడుతుంది. చక్కటి ప్రవర్తన వలన విద్యార్థులలో క్రమశిక్షణ అలవడుతుంది. ఈ విషయాన్ని విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో బోడుప్పల్ లోని పల్లవి మోడల్ స్కూల్ లో పాద పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాఠశాల డైరెక్టర్ సుశీల్ కుమార్, పాఠశాల ప్రిన్సిపల్ తనూజ రమేష్ గురూజీ హాజరయ్యారు. ముందుగా దీప ప్రజ్వలనంతో ప్రారంభిస్తూ, తర్వాత పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పాదపూజ వల్ల కలిగే లాభాలను రమేష్ గురూజీ విద్యార్థులకు, తల్లిదండ్రులకు తెలియజేశారు. ఇందులో పదవ తరగతి విద్యార్థులు తమ తల్లిదండ్రులను దైవ సమానులుగా భావిస్తూ వారికి భక్తి శ్రద్ధలతో, శాస్త్ర ప్రకారంగా పాదపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గురూజీ విద్యార్థులకు తల్లిదండ్రుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, వారి త్యాగాలను కొనియాడారు. అంతేకాక పిల్లలను పెంచి పెద్ద చేయటంలో తల్లిదండ్రులు ఎదుర్కొనే సమస్యలను విద్యార్థులకు తెలియజేసారు. విద్యార్థులు కూడా తల్లిదండ్రులు ప్రాముఖ్యతను, విలువలను తెలుసుకుంటూ కన్నీరు కార్చారు. పాఠశాల ప్రిన్సిపల్ తనూజ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించి విద్యార్థులకు నైతిక విలువ పెంపొందింపజేస్తామని, విద్యార్థులను ఆదర్శవంతముగా తీర్చిదిద్దుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# బాలికల గురుకులంలో వినూత్న పద్ధతిలో విద్యాబోధన

## ప్రిన్సిపల్ సరస్వతి



తాండూరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): తాండూరు పట్టణ కేంద్రం సమీపంలోని యాలాల మండల కోకట్ గ్రామ పరిధిలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకం కార్యక్రమం ప్రిన్సిపల్ సరస్వతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సరస్వతి మాట్లాడుతూ ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుతున్న బాలికలకు రంగురంగుల రంగోలి వేయించి గణిత సూత్రాలను, సైన్స్ పరిజ్ఞానాన్ని తెలియజేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ పద్ధతిన విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధన అందుతుందనే సదుద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని తెలిపారు. బాలికలు సైతం రంగోలి కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని, ఉపాధ్యాయులు చెప్పిన సైన్స్, మ్యాథ్స్ పాఠ్యాంశాలను శ్రద్ధగా విన్నారని వెల్లడించారు. ఈ నూతన పథకంతో బాలికలకు గణిత సూత్రాలపై లోతైన అవగాహన కలుగుతుందని వివరించారు. దీంతో గణితం పై ఆసక్తి పెంచుకుంటారని వెల్లడించారు. అదేవిధంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మేళ కార్యక్రమం నిర్వహించారు. బాలికలు విద్యా ఉపకరణాలను నమూనాలను, ప్రయోగాలను తయారుచేసి మేళాలో ప్రదర్శనకు ఉంచారు. తిలకించిన బాలికల తల్లిదండ్రులు తమ బాలికలలో ఇంత నైపుణ్యత దాగి ఉందా అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వినయ కుమారి, ఉపాధ్యాయులు, బాలికలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా భువనగిరి ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



వలిగొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): వలిగొండ మండలం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన కీ.శే. మాజీ ప్రాదేశిక సభ్యులు కీసర్ల వెంకట నరసింహారెడ్డి కుమారులు కీసర్ల భరత్ రెడ్డి, వంశీధర్ రెడ్డి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి శాలువతో సన్మానం చేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నాచారంలో బిజెపి విజయోత్సవ వేడుకలు



నాచారం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): నాచారం డివిజన్ లో బిజెపి నాయకులు సంబరాలు చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి 27 సంవత్సరాల తర్వాత ఘన విజయం సాధించిన సందర్భంగా నాచారం బిజెపి అధ్యక్షులు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. బిజెపి చేస్తున్నటువంటి అభివృద్ధికి దేశ రక్షణకు ఫలితము ఢిల్లీ ప్రజలు స్వాగతించాలని రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వం మరింత ఉత్సాహంగా పనిచేస్తుందని దేశ రాజధాని ఢిల్లీలో బిజెపి జెండా ఎగరడం చాలా సంతోషకరమైన విషయం అని ప్రతి ఒక్క కార్యకర్త విజయమని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చా ప్రధాన కార్యదర్శి రవి నాయక్ , జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు మల్లెల నర్సింగ్ రావు, రాగిరి మోహన్ రెడ్డి, బిజెపి నాచారం మాజీ అధ్యక్షులు ప్రకాష్,మహిళా కన్వీనర్ అనితా రెడ్డి, చిల్లా అశోక్, అంజి, పాదం వెంకటేష్,ఉదయ్,బాలు అమర్,రాజి రెడ్డి, శేఖర్ రెడ్డి, కృష్ణ శేఖర్, ప్రతాప్ రెడ్డి, శ్రీమూర్తి నాగరాజు,రమేష్, సురేందర్, వెంకటేష్, వరలక్ష్మి, జ్యోతి, వెంకటయ్య పాల్గొన్నారు.

## జ్యువెలరీ షాప్ లో.. బంగారం దొంగలించిన భార్యా భర్తల అరెస్ట్

ఉప్పల్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): ఉప్పల్ లో జ్యువెలరీ షాపు యజమానిని బురిడీ కొట్టించి నకిలీ బంగారం తాకట్టుపెట్టి డబ్బు తీసుకోవడమే కాకుండా యజమాని దృష్టి మరల్చి అసలు బంగారంతో ఉడాయించిన ఇద్దరు పాత నేరస్తులైన భార్యా భర్తలను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేశారు.వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లా ఆలూరు మండలం వైకుంఠపురం గ్రామానికి చెందిన కావలి లక్ష్మి (35), కావలి తిరుపతి (42) అనే భార్యాభర్తలు ఉప్పల్ లోని దేవిలాల్ జ్యువెలరీ షాపులోకి వచ్చి యజమానిని దృష్టి మరల్చి అయిదు గ్రాముల నకిలీ బంగారాన్ని తాకట్టు పెట్టి ఇరవై వేల రుపాయలు తీసుకోవడమే కాకుండా షాపులో ఉన్న పన్నెండు గ్రాముల అసలైన బంగారు లక్ష్మీదేవి డాలర్లను దొంగిలించారు.కొద్దిసేపటి తర్వాత షాపుకు చేరుకున్న యజమాని కొడుకు వారిచ్చిన బంగారాన్ని తనిఖీ చేయగా నకిలీ బంగారంగా తేలడంతో పాటు పన్నెండు గ్రాములు లక్ష్మీదేవి డాలర్లు కూడా దొంగిలించినట్లు గమనించి వెంటనే ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశాడు.ఉప్పల్ పోలీసులు సిసిటివి కెమెరాలు,ఇతర సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి భార్యాభర్తలు కావలి లక్ష్మి, కావలి తిరుపతి లను అరెస్టు చేసి వారి వద్ద రెండు లక్షల యాభైవేల రుపాయలు విలువ జేసే ఒక అపాచీ బైక్, ఒక సెల్ ఫోన్, లక్షా ఇరవై వేల రుపాయల నగదు స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్ కు తరలించారు.






# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి.జహంగీర్



వలిగొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రంలో త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మద్దెల రాజయ్య అధ్యక్షతన జరిగిన మండల విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ త్వరలో రాబోతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని మరింత ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించాలని నిర్దేశం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఇటీవల పెట్టిన బడ్జెట్లో తెలంగాణ రాష్ట్రానికి ఏ మాత్రం నిధులు కేటాయించకుండా విస్మరించిందని 8 మంది ఎంపీలు ఇద్దరూ మంత్రులు ఉన్న రాష్ట్రంలో పెండింగు ప్రాజెక్టులకు నిధులు కేటాయించ లేకపోయిందని కార్పొరేట్లను తృప్తి పరిచేందుకు పెట్టిన బడ్జెట్ మాత్రమేనని ఈ బడ్జెట్ వల్ల పేద సామాన్య మధ్యతరగతి ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. తెలంగాణ ప్రజలంతా బిజెపి విధానాలను కార్పొరేట్లకు అనుకూలమైన నిర్ణయాలను అర్థం చేసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని ఒకవైపు చెపుతూ అధికార పార్టీ కార్యకర్తలకు పథకాలను అందించే విధంగా రూపకల్పనలు చేస్తుందని అర్హులైన పేదలందరికీ వివిధ సంక్షేమ పథకాలను ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ విషయంలో ప్రభుత్వం సాకులు చెబుతూ కాలం వెళ్ళదీస్తుందని రుణమాఫీ కానీ రైతులందరికీ రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, జిల్లా కమిటీ సభ్యులు గణపతి రెడ్డి, సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొమ్మిడి లక్ష్మారెడ్డి, కళ్లెం సుదర్శన్ రెడ్డి,మండల కార్యదర్శి వర్గ సభ్యులు, మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, వాకిటి వెంకటరెడ్డి, కందడి సత్తిరెడ్డి, మండల కమిటీ సభ్యులు గాజుల ఆంజనేయులు, కర్ణకంటి యాదయ్య, దుబ్బ లింగం, కవిడే సురేష్, భీమనబోయిన జంగయ్య, బూడిద మణెమ్మ, నాయకులు పల్సంస్వామి, ఏనుగుల నర్సింహా, పలుసం లింగం,దయ్యాల మల్లేశం,సిర్పంగి శ్రీరాములు, చేగురి నగేష్,రాదారపు మల్లేశం,అడిషర్లపల్లి ధర్మచారి, రాపోతు వెంకులు,కొలగాని వెంకటేశం,కొమ్ము స్వామి,ఏటెల్లి నర్సింహా, కండకట్ల సాయిరెడ్డి,కొండూరు సత్తయ్య,వేముల లక్ష్మయ్య, ధ్యానబోయిన యాదగిరి, పిట్టల అంజయ్య,పెద్దగోని బీమరాజు,పోలేపల్లి స్వామి,వేముల అమరేందర్, కందుల మత్స్యగిరి, భూపతి రాములు, సలిగంజి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆలపాటిని భారీ మెజారిటీతో గెలిపించాలి

**గన్నవరం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఏపీ అభివృద్ధి పూర్తి స్థాయిలో జరగాలంటే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఘన విజయం సాధించాలని గన్నవరం నియోజకవర్గ టిడిపి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు కోటా వీరబాబు పేర్కొన్నారు. ఉమ్మడి కృష్ణ-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు ఆదేశాల మేరకు విజయవాడ రూరల్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పోలింగ్ బూత్ ఇన్చార్జిలు, ఎన్డీఏ కూటమి ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం నియోజకవర్గ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పర్యవేక్షకులు, నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు చైర్మన్ కోట వీరబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్తిస్థాయి అభివృద్ధి జరగాలన్న, పూర్వ వైభవం రావాలన్న కూటమి అభ్యర్థి అలపాటి రాజేంద్రప్రసాద్ ఘనవిజయం సాధించాల్సిన అవసరం ఉందన్నారు. ఏడు నెలల క్రితం ఎంత ఉత్సాహంగా ఓటు హక్కు



వినియోగించుకున్నారో పట్టభద్రులు ఎన్నికల్లో కూడా అత్యధికులు ఓటింగ్ లో పాల్గొని ఆలపాటికి గన్నవరం నియోజకవర్గంలో మంచి మెజారిటీ సాధించి శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుకు మరింత బలాన్ని ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి గూడవల్లి నరసింహారావు (నరసయ్య), జనసేన పార్టీ విజయవాడ రూరల్ మండలం అధ్యక్షులు పొదిలి దుర్గారావు, కృష్ణాజిల్లా అంగన్వాడి మరియు డ్వాక్రా విభాగం అధ్యక్షురాలు పొదిలి లలిత, విజయవాడ రూరల్ మండలం తెలుగు మహిళా అధ్యక్షురాలు నెక్కంటి శ్రీదేవి తదితరులు ప్రసంగించి ఆలపాటి విజయానికి క్షేత్ర క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోనేరు పెద్దబాబు, ప్రసాదం పాడు గ్రామ టిడిపి ప్రముఖులు బొప్పన హరికృష్ణ, రామవరప్పాడు గ్రామ టిడిపి ప్రముఖులు కొల్లా ఆనంద్, నిడమానూరు గ్రామ టిడిపి అధ్యక్షులు బండి వెంకటరావు, గన్నవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పరుచూరి నరేష్, పోలింగ్ బూత్ ఇన్ చార్జులు దాసరి మహేష్, ఏ ఎస్ ఎస్ ఎన్ రాజు, గండికోట సీతయ్య, నూతి రామకృష్ణ, దాసరి గోకుల్ సాయి, సిహెచ్ సునీల్, దాసరి శ్వేత, జొన్నలగడ్డ మంగపతి, సొంగ సంతోష్, వసంత్ మరియు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గణేష్ నగర్ నందు ప్రజ్వల క్లినిక్ ఎండి డాక్టర్ విక్టర్ ఇమ్మానియేల్ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి దంపతులు, మోత్కూర్ మాజీ చైర్పర్సన్ కవిత లక్ష్మీ రెడ్డి దంపతులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

*-పీర్జాదిగూడ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):*

## కస్తూర్బా విద్యాలయంలో ఆయుష్ వైద్య శిబిరం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** మండలంలోని గంగిరెడ్డిపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శనివారం ప్రభుత్వ ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆరోగ్యంపై అవగాహన సదస్సు, వైద్య శిబిరం నిర్వహించి వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత ప్రాముఖ్యత తెలియపరచి దోమ కాటు వలన ఐదు రకాల వ్యాధులు వస్తాయని అవి మలేరియా ఫైలేరియా చికెన్ గన్యా స్వైన్ ఫ్లూ డెంగ్యూ మొదల వ్యాధులు వస్తాయని వాటి నివారణ గురించి తెలియపరిచి జాగ్రత్తలను పాటించాలని వేడి ఆహారాన్ని తీసుకోవాలని చేతులు శుభ్రంగా ఉంచుకోవాలని తెలియపరచి విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవడానికి ఆయుష్ మందులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉషారాణి సంధ్యారాణి పద్మ బాయ్ ఆయుష్ సిబ్బంది వెంకట రామయ్య, యోగా టీచర్ భూక్యా హనుమంతరావు నాయక్ పాల్గొన్నారు.

## మోదీపై నమ్మకంతోనే ఢిల్లీలో భాజపా గెలుపు: ఓర్చు రాజు



**బెల్లంకొండ, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** బెల్లంకొండ మండల నూతన అధ్యక్షులు ఓర్చు రాజు మాట్లాడుతూ ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీ ఎలక్షన్ ఫలితల్లో బీజేపీ విజయం సాధించడం సంతోషం గా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 20 సంవత్సరాల తరువాత విజయం సాధించడం సంతోష కరంగా ఉందన్నారు. ఆజన్మ బ్రాహ్మచారి, భారతజాతి శ్రేయస్సే తన ధ్యేయంగా బతికిన దివంగత భారత ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయి, ఆనాడు పార్లమెంటు సాక్షిగా, యేనటికైనా దేశమంతటా కమలం వికసిస్తుంది అన్న మాటని నిజం చేసే రీతిలో భారత దేశ అభివృద్ధికి పట్టం కట్టడంలో ఢిల్లీ ప్రజలు సఫలీకృతులయ్యారని, ఒక మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు దేశ ప్రజల ఉన్నతి కై అహర్నిశలు శ్రమించే నాయకులు మోదీని గెలిపించినందుకు ఢిల్లీ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## లారీ ఓనర్స్ సమస్యలను పరిష్కారానికి కృషి

### కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ

**జగ్గంపేట, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ద్వారపూడిలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట లారీ ఓనర్స్ కల్చర్ అసోసియేషన్ సభ్యులందరూ హాజరై సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కాకినాడలోని కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ఇంటికి వెళ్లి జగ్గంపేట లారీ వన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి వారి సమస్యలను వివరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ ఓనర్స్ ఎదుర్కొంటున్న సమస్య ల కుటమి ప్రభుత్వానికి తెలియజేసి పరిష్కరిస్తామని అన్నారు. జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధా, ప్రెసిడెంట్ దావులూరి ఈశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు మారిశెట్టి గణేష్, వర్మ, శ్రీను, చక్రి, జేవియర్ రమణ, సతీష్, సత్తిబాబు తదితరులు జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు.

## నీటూరు గ్రామంలో బోదకాలు వ్యాధి నిర్ధారణ పరీక్షలు

### కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప



**వికారాబాద్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఆరోగ్య జాగ్రత్తలు పాటించి ప్రజలు బోదకాలు వ్యాధికి గురికాకుండా ఉండాలని కొడంగల్ సబ్ యూనిట్ అధికారి ఎస్.పకీరప్ప వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం లోని దౌల్తాబాద్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని నీటూరు గ్రామంలో డాక్టర్. అమూల్య సహకారంతో 108 మందికి రక్త నమూనాలను సేకరించి, రక్త పరీక్షలు నిర్వహించడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీధర్ రెడ్డి, సరోజా, శోభ, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే మేఘారెడ్డి





**పెబ్బేరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా క్రీడల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, యువత ఉన్నత చదువులతో పాటు క్రీడలపై కూడా దృష్టి సారించాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. వనపర్తి పట్టణంలోని 22వ వార్డు బాలాజీ నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బాక్స్ క్రికెట్ క్రీడా ప్రాంగణాన్ని ఆయన శనివారం ప్రారంభించారు. జిల్లా కేంద్రంలో ఇంత పెద్ద బాక్స్ క్రికెట్ ప్రాంగణాన్ని ఏర్పాటు చేసి క్రీడా శిక్షణను ఇస్తున్న యువకులు చంద్రకాంత్, సాయికాంత్ భాను ప్రకాష్, గిరీష్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఈ క్రీడా ప్రాంగణాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. క్రీడల వలన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు పొందవచ్చునని, దాంతో జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, సొంత గ్రామానికి పేరు ప్రఖ్యాతలు చేకూరుతాయని ఎమ్మెల్యే అన్నారు. యువకులు ఉన్నత ఉద్యోగాల కోసం ప్రయత్నిస్తూనే, ఇలాంటి స్వయం ఉపాధి కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం వల్ల భవిష్యత్తు బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ గోవర్ధన్ సాగర్, జిల్లాయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, వనపర్తి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మండల మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, మాజీ జెడ్పీటిసి గొల్ల వెంకటయ్య, మాజీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



**పెబ్బేరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణం నాగవరంకు చెందిన ఎద్దుల కురుమూర్తి గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక మాజీ కౌన్సిలర్ జయసుధ ద్వారా విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా ఉండి కరెంటు డిపార్ట్మెంట్ లో పనిచేసేవాడని గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబానికి ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకుంటారని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కుంభమేళాలో ఏపీ మంత్రులు ఎమ్మెల్యేల పవిత్ర స్నానం





**గన్నవరం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో గన్నవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, ఏపీ ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు శనివారం పవిత్ర గంగ స్నానం ఆచరించారు. ఆయన తో పాటు మంత్రి కొల్లు రవీంద్ర, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, టిడిపి సీనియర్ నాయకులు చెరుకూరి వసంత్ కుమార్, ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త బాలకృష్ణ గురూజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, గన్నవరం నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుని వెళ్లాలని గంగమ్మకు పూజలు చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ మాట్లాడుతూ సంగమంలో పవిత్ర స్నానం చేసే అవకాశం లభించడం ధన్యమైన అనుభూతి ఇచ్చిందని అన్నారు. ప్రయాగరాజ్ విమానాశ్రయంలో 8 గంటల పాటు ఓపికగా వేచి చూసిన తర్వాత పవిత్ర జలాల్లో అడుగు పెట్టిన వెంటనే, ఆ దీర్ఘ నిరీక్షణ వల్ల వచ్చిన అన్ని అలసటలు పూర్తిగా తొలిగిపోయాయని అన్నారు. అవి లోతైన శాంతి, ఆధ్యాత్మిక తృప్తితో మారిపోయాయని ఈ అనుభవం ఎంతో మానసికంగా పునరుతేజపరిచేలా, ఆనందదాయకంగా అనిపించిందన్నారు. ప్రతి వేచి చూసిన క్షణం సార్థకమైనదిగా మారిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. శుక్రవారం బెంగుళూరు నుండి ప్రత్యేక విమానంలో ప్రయాగ్ రాజ్ కు వెళ్లిన విషయం తెలిసిందే. కాగా శనివారం ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డిని ప్రయాగ్ రాజ్ ఎయిర్ పోర్ట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఆలయాలకు విరాళాలు అందజేత



**రుద్రూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలో గల అతి పురాతనమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పునఃరుద్ధరీకరణ పనులలో భాగంగా ఆలయ అభివృద్ధికి, శ్రీ రామ మందిరం పునఃర్నిర్మాణానికి, గంగమ్మ ఆలయానికి, శ్రీ విఠలేశ్వర స్వామి ఆలయానికి, రుద్రూర్ గ్రామ వాస్తవ్యులు శ్రీధర్ గౌడ్, సంతోష్ గౌడ్ వారి మాతృమూర్తి బాలమణి జ్ఞాపకార్థం శనివారం ఆలయ కమిటీ నిర్వాహకులకు విరాళాలను అందజేశారు. ఆలయాల అభివృద్ధి కొరకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారులు రాజేశ్వర్ అప్ప, నారాయణ కులకర్ణి శర్మ, రాము శర్మ, ఆలయ కమిటీ సభ్యులు కటికె రామ్ రాజ్, పత్తి నవీన్, బచ్చు పవన్, జలోజి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రెయిన్బో ప్లే స్కూల్ వార్షికోత్సవం



**నాగారం, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** నాగారం మున్సిపాలిటీ ఐదవ వార్డు శివ సాయి ఎన్ క్లేవ్ లోని రెయిన్బో ల్యాండ్ ప్లే స్కూల్ లో ఘనంగా అన్యువల్ డే ఫంక్షన్ సత్యనారాయణ కాలనీలో జరుపడం జరిగింది. ఈ కార్యక్రమం స్కూల్ డైరెక్టర్ శ్రీధర్, ప్రిన్సిపాల్ శాలిని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగారం మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ఆయన అన్నారు. పిల్లల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, యాజమాన్యం ఎంతో శ్రమించి పిల్లల భవిష్యత్తు కోసం నిరంతరం పాటు పడుతారని ఆయన తెలిపారు. విద్యార్థులకు మంచి చదువు అందించినట్లయితే మంచి ఉన్నత స్థానాలను అలంకరిస్తారని, మంచి స్థాయిలో నిలబడడానికి చదువు ఎంతో దోహదపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ మాజీ కౌన్సిలర్ అనంతరెడ్డి, హరిబాబు, అన్నం రాజు శ్రీనివాస్ మాజీ వార్డ్ మెంబర్ సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ రైల్వే స్టేషన్ లో బిజెపి నేతల సంబరాలు



**చిలుకా నగర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ ప్రధాన కార్యదర్శి సంగి స్వామియదవ్ ఆధ్వర్యంలో ఢిల్లీ ఎన్నికల ఫలితాలలో 70 సీట్లకు గాను బీజేపీ 48 సీట్లు కైవసం చేసుకుని, 52 శాతం ఓట్లతో ప్రజల ఆశీర్వాదంతో సంపూర్ణ మెజార్టీ బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోంది. ఈ సందర్భంగా శనివారం రాత్రి చిలుకా నగర్ బీజేపీ నాయకులు ప్రయాగ్రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాలో పవిత్ర స్నానాలు ఆచరించి తిరిగి వస్తూ మహారాష్ట్ర లోని నాగపూర్ రైల్వేస్టేషన్లో విజయోత్సవ సంబరాలు జరుపుకుని, స్టేషన్లోని చిరు వ్యాపారులకు, ప్రయాణికులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, తిరుపతి సత్యనారాయణ, ఓర్సు శేఖర్, బోడ విద్యాసాగర్, శామీర్ పేట చంద్రయ్య, తటికంటి కిరణ్, ముత్యాల కృష్ణ రెడ్డి, దర్గ కృష్ణ, తాటి సంపత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ లో చిన్న పత్రికల సమావేశం



### డా.ఎల్లంపల్లి సభాధ్యక్షతన పలు తీర్మానాలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ చిన్న, మధ్య తరగతి పత్రికల విలేకరుల సమావేశం సూరారంలోని వీఐపీ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేశారు. పలు సమస్యలపై చర్చించిన జర్నలిస్టులు చిన్న, మధ్యతరగతి పత్రికల విలేకరుల సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన నాలుగు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులు అడ్ హాక్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ ప్రతినిధులుగా మాదగారి సుగ్రీవుడు, డప్పు రామస్వామి, గుడుగుల నర్సింగ్ రావు, డా.ఎల్లంపల్లి నర్సింలు, జుట్టు సాయి, కృష్ణ పంతులు, పి.గణేష్, గోపాల్ రెడ్డి, బాన్సాడ వెంకటేష్, వాసాల బాలరాజ్, ఆకుల రమేష్, రాజమణి, మంజుల రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని తోటి జర్నలిస్టులు శాలువాలతో సత్కరించారు. వారు మాట్లాడుతూ చిన్న, మధ్య తరగతి పత్రికల జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని అన్నారు. వీరికి స్థానిక కేబుల్ టీవీ అసోసియేషన్ జర్నలిస్టులు మద్దతు తెలిపారు.



# భక్త కన్నప్ప స్వామికి అభిషేకం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి ఆలయంలో శ్రీ భక్త కన్నప్ప ముక్తి చెందిన రోజు. శనివారం మకర మాసం మృగశిర నక్షత్రం నందు భక్త కన్నప్ప ఆరు రోజులు పూజ అనంతరం మృగశిర నక్షత్రమునందు భక్త కన్నప్ప ముక్తి చెందిన సందర్భంగా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉన్న శ్రీ భక్త కన్నప్ప స్వామి వారికి పలు రకాల సుగంధ పరిమళ ద్రవ్యాలతో విశేషంగా అభిషేకించి, శ్రీ భక్తకన్నప్ప స్వామిని శోభాయ మానంగా అలంకరించి విశేష పూజలు దీప దూప నైవేద్యాలను సమర్పించారు.

# కాంగ్రెస్ ఆరోపణలపై చర్చకు సవాల్

## బచ్చగాళ్లతో మాట్లాడించడం కాంగ్రెస్ నైజం

- కాంగ్రెస్ రౌడీ రాజకీయం ఇక చెల్లదు
- మీడియా సమక్షంలో చర్చలకు ఎప్పుడైనా ఎక్కడైనా సిద్ధం
- తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్



**షాద్‌నగర్, ఫిబ్రవరి 8(నిఘా న్యూస్):** నేను ఒక్కడినే వస్తా, మీరెంత మందైనా అభివృద్ధిపై చర్చకు రండి అంటు కాంగ్రెస్ పార్టీ నాయకులకు షాద్ నగర్ బీఆర్ఎస్ నేత తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ మాజీ చైర్మన్ రాజా వరప్రసాద్ కాంగ్రెస్ నాయకుల సవాల్ ను స్వీకరించారు. కాంగ్రెస్, టిఆర్ఎస్ ప్రభుత్వాల్లో జరిగిన అభివృద్ధి గురించి చర్చించడానికి తాను లెక్కలతో సహా మీ ముందుకు వచ్చేందుకు సిద్ధమని శనివారం ప్రకటించారు. సమయం వేదిక కాంగ్రెస్ పార్టీ నిర్ణయించాలని తాను ఒకడిని మాత్రమే అన్ని లెక్కలతో సహా వస్తానని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంతమంది అయినా రావచ్చని పిలుపునిచ్చారు. అధికారం ఉందని ఇష్టారీతిన మాట్లాడడం సరికాదని ప్రజలు అన్ని గమనిస్తున్నారనే సోయితో మాట్లాడాలని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీది మొదటి నుండి రౌడీ రాజకీయమేనని అన్నారు. వాస్తవాలు ప్రతిబింబించే విధంగా మీడియా సమావేశాల్లో వాక్ స్వాతంత్రం ద్వారా తనపై వచ్చిన ఆరోపణలను ఖండించి వాస్తవాలు ఏ విధంగా ఉన్నాయో తెలియజేస్తే దానికి తనపై దాడిచేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని రాజా వరప్రసాద్ అన్నారు. దేహశుద్ధి అంటే అర్థం అందరికీ తెలుసని దానికి తాను సిద్ధంగా ఉన్నానని ప్రజల కోసం అన్ని భరిస్తానని ప్రజల ప్రాంత అభివృద్ధి కోసం తన ప్రాణం పోయినా పర్వాలేదని రాజా వరప్రసాద్ స్పష్టం చేశారు. సోయి తప్పి ప్రతిపక్షాలను బెదిరిస్తే ప్రజలు ఊరుకోరని హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీతో అభివృద్ధిపై చర్చ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఒంటరిగానే వస్తానని 13 నెలల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధితో వారు కూడా రావాలని కోరారు. తన ఆరోపణలపై సంబంధంలేని కొందరు బచ్చగాళ్లతో మాట్లాడిస్తున్నారని రాజా వరప్రసాద్ ధ్వజమేత్తారు. ఇప్పటికే ఎక్కడినుండి బెదిరింపులు రావాలో అక్కడి నుండి తనకు బెదిరింపులు కూడా వచ్చాయని ఎవరినో అడ్డం పెట్టుకొని ఇలాంటి బెదిరింపులు చెస్తే తను భయపడబోనని ఎక్కడ ఏ విచారణకైనా తన సిద్ధంగానే ఉన్నానని తెలిపారు. తను చర్చకు సిద్ధమని వేదిక, సమయం చెప్పాలని కాంగ్రెస్ నాయకులను కోరారు.

# పూసపల్లి ఓసిని త్వరగా ప్రారంభించండి

## సింగరేణి సి అండ్ ఎండిని కలిసిన ఎమ్మెల్యే కోరం కనకయ్య



**హైదరాబాద్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస):** సింగరేణి సి అండ్ ఎండి (చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్) ఎన్.బలరాంను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణికి పుట్టినిల్లు అయిన ఇల్లందుకు పూర్వ వైభవం తెచ్చేందుకు నూతన పూసపల్లి ఓసిని త్వరితగతిన ప్రారంభించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. అదేవిధంగా నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజ్ పునరావాసం కల్పించేలా చర్యలు చేపట్టాలని సింగరేణి సి అండ్ ఎండిని ఎమ్మెల్యే కోరారు,

# ఘనంగా పౌల్ట్రీ పితామహుడు శేషయ్య వర్ధంతి వేడుకలు


## పౌల్ట్రీ పెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి పాతూరి వేంకట రావు



**షాద్‌నగర్, ఫిబ్రవరి 8(నిఘా న్యూస్):** పౌల్ట్రీ పితామహుడు, పౌల్ట్రీ లెజెండ్ మన్నవ పెద్ద శేషయ్య నాలుగవ వర్ధంతి సందర్భంగా పౌల్ట్రీ రైతులు షాద్ నగర్ చటన్ పల్లి ఎంపీ శేషయ్య నగర్ కమ్యూనిటీ హాల్ నందు నెలకొల్పిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శి పాతూరి వెంకట రావు మాట్లాడుతూ షాద్ నగర్ ప్రాంతం చటాన్ పల్లి గ్రామ శివారులో 1980లో సుమారు 120 ఎకరాలలో 100 కోళ్ల ఫారాలను ఏర్పాటు చేసి అనేక కుటుంబాలలో వెలుగుని నింపిన మహానుభావుడు. తన జీవితాన్నే కోళ్ల రైతుల సంక్షేమం కోసం ఉపయోగించిన మహోన్నత వ్యక్తి అన్నారు. నీతి నిజాయితీలతో, రైతుల సంక్షేమ, పౌల్ట్రీ అభివృధి కోసం నిత్యం పనిచేశారని, ఆయన లక్ష్యం, ఆశయాల కోసం అందరం నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పౌల్ట్రీ రైతులు పాతూరి సత్యనారాయణ, వసంత రావు, మలినేని శ్రీను, బంధారుపల్లి నాగేశ్వర రావు, కృష్ణ రావు, కుకుట్ల సత్యనారాయణ, పినపాక ప్రభాకర్ రావు, కోటేశ్వర రావు, వెంకట రావు, పూర్ణ, నువ్వుల నాగేశ్వర్ రావు, కొర్రపాటి శ్రీను ,శివమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కందుల కొనుగోలును సద్వినియోగం చేసుకోండి

## డిసిఎంఎస్ మేనేజర్ చొప్పరి ఎల్లయ్య



**తాండూరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని డీసీఎంఎస్ కార్యాలయం ఆవరణలో ప్రభుత్వ మద్దతు ధరతో కందుల కొనుగోలు కేంద్రం వారం రోజుల క్రితం ఏర్పాటు చేయడం జరిగిందని డీసీఎంఎస్ మేనేజర్ చొప్పరి ఎల్లయ్య వెల్లడించారు. ప్రభుత్వ మద్దతు ధర రూ. 7,550తో కందులు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ ఫెడ్ విభాగం ఆధ్వర్యంలో, నాఫెడ్ అధికారుల సూచనల మేరకు, వారి పరిశీలనలో కందులు కొనుగోలు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ అవకాశాన్ని తాండూరు నియోజకవర్గ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల వ్యవసాయ అధికారుల దగ్గర రైతులు టోకెన్ రాయించుకుని రావాలని పేర్కొన్నారు. రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా పాస్ పుస్తకం, పట్టా పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలు తీసుకుని రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కందుల కొనుగోలు కేంద్రం నిర్వాహకులు పాండు, సలాం పాష, రైతులు ఉన్నారు.

# రోడ్డు విస్తరణతో ప్రజల ఇబ్బందులు



**పెబ్బేరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణంలో వనపర్తి వెళ్లు రోడ్డు విస్తరణ పనుల్లో తమకు అన్యాయం జరిగిందంటూ కొందరు పెబ్బేరు పట్టణవాసులు శనివారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. రోడ్డుకు ఇరువైపులా 40 ఫీట్ల మేర డ్రైనేజీ, రోడ్డు నిర్మాణం చేపట్టాలని గత పాలకులు, మున్సిపల్ అధికారులు చెప్పారని తమ ఇళ్లను తొలగించుకుంటే ఒక్కో చోట ఒక్కోలా నిర్మాణం చేపట్టారని పట్టణ వాసులు తెలిపారు. అధికారులు, కాంట్రాక్టర్లు కుమ్మక్కై, కమీషన్లకు కక్కుర్తిపడి ఇష్టానుసారంగా లెక్కా, పక్కా లేకుండా రోడ్డు, డ్రైనేజీలు నిర్మిస్తున్నారని చెప్పారు.ఒక చోట 40 ఫీట్లు మరోచోట 37 ఫీట్లు, హైస్కూల్ రోడ్డు దాటిన తర్వాత 35 ఫీట్లలోనే డ్రైనేజీ నిర్మాణం చేస్తున్నారని ఫిర్యాదులో తెలిపారు.40 ఫీట్లలో ఐదు ఫీట్ల సెట్ బ్యాక్ కూడా వదలలేదని, వెంటనే కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకొని న్యాయం చేయాలని బాధితులు ఫిర్యాదు చేశారు.

# త్వరలోనే పట్టాలకెక్కనున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు

## కసరత్తు చేస్తున్న భారతీయ రైల్వే శాఖ





**న్యూఢిల్లీ,ఫిబ్రవరి8(నిఘా న్యూస్):** భారతీయ రైల్వే ప్రతిష్టాత్మకంగా వందే భారత్ రైళ్లను ప్రవేశపెడుతున్నది. ఇప్పటికే పలుమార్గాల్లో సెమిహైస్పీడ్ రైళ్లు పరుగులుపెడుతున్నాయి. త్వరలోనే వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. సుదూర ప్రయాణాల్లో విప్లవాత్మక మార్పులను వందే భారత్ స్లీపర్ రైలు తీసుకువస్తుందని రైల్వేశాఖ పేర్కొంది. రీసెర్చ్ డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ తొలి వందే భారత్ స్లీపర్ ముంబయి–అహ్మదాబాద్ మార్గంలో 540 కిలోమీటర్ల దూరం ట్రయల్ రన్‌ను విజయవంతంగా నిర్వహించింది. 16 కోచ్‌లతో రైలు పరుగులు తీసింది. త్వరలోనే తొలి వందే భారత్ స్లీపర్ రైలును ప్రారంభించేందుకు రైల్వేశాఖ కసరత్తు చేస్తున్నది. ట్రయల్ రన్‌కు సంబంధించిన డేటాను విశ్లేషించిన అనంతరం ఆర్‌డీఎస్ఓ ÷నైల్ ధ్రువీకరణ పత్రం జారీ చేయనున్నది. రైల్వే సేఫ్టీ కమిషనర్ రైలును గరిష్ఠ వేగాన్ని పరిశీలించనున్నారు. ఈ ఏడాది జనవరి తొలివారం రైలు కోటాలో 30–40 కిలోమీటర్ల స్వల్ప దూరంలో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ సమయంలో రైలు 180 కిలోమీటర్ల వేగంతో దూసుకుని వెళ్లింది. వందే భారత్ స్లీపర్ రైళ్లు రాబోయే కాలంలో రాత్రి ప్రయాణాన్ని పునర్నిర్వహించబోతున్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రోటోటైప్ విజయవంతమైన ట్రయల్ రన్ పూర్తి చేసిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ ఏడాది మరో తొమ్మిది వందే భారత్ ట్రైన్ సెట్స్‌ను ఉత్పత్తి చేయాలని రైల్వేశాఖ భావిస్తుంది. ఏప్రిల్, డిసెంబర్ మధ్య ఐసీఎఫ్ డెలివరీ చేయనున్నది. ఈ రైలులో మూడు కేటగిరిలు అందుబాటులో ఉంటాయి. ఇందులో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి. మొత్తం 1,128 బెర్తులు ప్రయాణికులకు అందుబాటులో ఉంటాయి. గత నెలలో భారతీయ రైల్వేశాఖ 24 వందే భారత్ స్లీపర్ రైలు 50 రేకుల కోసం ఆర్డర్ వచ్చింది. రాబోయే రెండేళ్లలో సిద్ధమయ్యే అవకాశం ఉంది. 2026–27 సంవత్సరంలో 24 సెట్స్ ఉత్పత్తి కానున్నాయి. ఇది రైల్వే టెక్నాలజీలో భారత్ స్వావలంభనను మరింత బలోపేతం చేస్తుందని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

# చెట్ల పొదల్లో నెలలు నిండని చిన్నారి శవం



**మేడిపల్లి, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** ఏ పాపం తెలియని నెలల చిన్నారి చెట్ల పొదల్లో మృతి చింది ఉండడం పట్ల స్థానికులు నివ్వెర పోయారు. ఈ సంఘటన మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. శనివారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ వారిలోని ప్రధాన రహదారిలో ఉన్న డెకత్లాన్ షోరూం సమీపంలోని ఖాళీ ప్రదేశంలో ఉన్న చెట్ల పొదల్లో చిన్నారి మృతదేహాన్ని గమనించిన స్థానికులు 100కు డయల్ చేసి సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు అప్పటికే కుళ్ళిపోయి వాసన వెదజల్లుతున్న చిన్నారి మృత దేహాన్ని పరిశీలించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# కబ్జాల నుంచి సూరారం చెరువుకు విముక్తి



**మహేశ్వరం, ఫిబ్రవరి 8(నిఘా న్యూస్):** తుక్కుగూడ సమీపంలో సూరారం చెరువులో కబ్జాలపై హైడ్రా కొరడా ఝుళిపించింది. కొంతమంది కబ్జాదారులు చెరువును ఆక్రమించి ఆ స్థలాల్లో ప్రహరి గోడలను నిర్మించారు. స్థానికులు హైడ్రా అధికారి రంగనాథ్ కు ఫిర్యాదు చేయడంతో ఇటీవల ఆయన వచ్చి ఆ స్థలాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులతో చెరువు ఎంత వరకు కబ్జాకు గురైందో పూర్తి వివరాలు తెలుసుకున్నారు. కబ్జాకు గురైన స్థలాలను జెసిబి ఏర్పాటు చేయించి కూల్చివేంచారు. ఎవరైనా కబ్జాలకు పాలు పెడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హైడ్రా అధికారులు తెలిపారు.

# 80 ఏళ్ల వయసులో...

# కుంభమేళాకు మోపెడ్ పై యాత్ర



**రామంతపూర్, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** సత్యా నగర్ కు చెందిన 80 ఏళ్ల వయసు గల గీత కార్మికుడు మిట్టపల్లి రాములు శనివారం స్థానిక మల్లికార్జున స్వామి దేవాలయం నుండి కుంభమేళా ప్రయాగ్రాజ్ కు టీవీఎస్ మోపెడ్ వెళ్లే యాత్రను సీనియర్ రాష్ట్ర టిఆర్ఎస్ నేత సర్వ బాబు యాదవ్ జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాములు మాట్లాడుతూ తాను గతంలో స్వచ్ఛభారత్ ఎయిడ్స్ వ్యాధిపై విస్తృత ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా సైకిల్ యాత్రలు నిర్వహించామన్నారు. హైదరాబాద్ నుంచి ప్రయాగ్రాజ్ కుంభమేళా కోసం దాదాపు 1136 కిలోమీటర్ల దూరం ఉంటుందని రాను 2272 కిలోమీటర్ల దూరం ప్రయాణించవలసి ఉంటుందన్నారు. తాను గతంలో ఎయిడ్స్ స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలను ప్రచారం చేస్తూ దేశవ్యాప్తంగా సైకిల్ యాత్ర నిర్వహించా అన్నారు. నేను చేపట్టిన అన్ని యాత్రలకు సహకరిస్తున్న బాబు యాదవ్‌కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంజీవ గౌడ్, పురుషోత్తం రెడ్డి, తోపాటు రాములు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# చోరీ వార్త సేకరణకు వెళ్ళిన విలేఖరి ఇంట్లోనే చోరీ



**తాండూరు, ఫిబ్రవరి 8 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలో వరుస దొంగతనాలు జరుగుతున్నాయి. ఓ ఇంట్లో చోరి జరిగిన విషయంలో వార్త సేకరణకు వెళ్లిన ప్రజాతంత్ర విలేకరి బస్వరాజ్ గౌడ్ ఇంట్లోనే చోరీ జరిగిన సంఘటన చోటు చేసుకుంది. తాండూరు పట్టణ కేంద్రంలోని సాయి పూర్‌లో దొంగతనం జరిగిందని తెలుసుకున్న పాత తాండూరులో నివాసముండే విలేఖరి బస్వరాజ్ గౌడ్ వార్త సేకరణకు వెళ్లి, వార్త సేకరించి తిరిగి ఇంటికి చేరేసరికి ఇంటి తలుపు తెరిసి ఉంది. ఇంట్లోకి వెళ్లి పరిశీలించగా ఇంట్లో నుండి సుమారు 17 తులాల బంగారం, రూ. 5 లక్షలు దొంగతనం అయినట్లు విలేఖరి బస్వరాజ్ గౌడ్ పోలీసులకు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న డి.ఎస్.పి బాలయ్య గౌడ్, సి.ఐ సంతోష్ కుమార్, ఎస్.ఐ రమేష్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com